


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 17-03-2020 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 163 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## స్ఫూర్తి ప్రదాత పొట్టి శ్రీరాములు

- అమరజీవికి ఘన నివాళి
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళర్పించారు. తెలుగు ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగం మనందరికి తరువాయి 2లో..

## సంస్కృత భాషకు జీవం పోయాలి



న్యూఢిల్లీ: కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల బిల్లుపై సోమవారం రాజ్య సభలో జరిగిన చర్చలో వి.విజయసాయి రెడ్డి మాట్లాడారు. దేవ భాషగా పరిగణించే ప్రాచీన భాష సంస్కృత భాష. దీనికి తిరిగి జీవం పోసి కొంతమేరకైనా వాడుక భాషగా మార్చాలంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో కొన్ని చర్యలు కచ్చితంగా చేపట్టాలని అన్నారు. ఈ బిల్లు ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయంగా రూపుదాల్చనున్న మూడు తరువాయి 2లో..

## గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నాం

- సిమెంటు ధరలు తగ్గించండి
- యాజమాన్యాలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి
- కంపెనీ యజమానులు, ప్రతినిధులతో సమావేశం
- ప్రభుత్వానికి సహకరిస్తాం.. యాజమాన్యాల హామీ



అమరావతి: యాజమాన్యాలు సిమెంటు ధరలను తగ్గిస్తే పేదవాడి సొంతింటి కల నిజమై నిర్మాణాలు త్వరితగతిన జరిగేందుకు అవకాశముంటుందని సీఎం కంపెనీ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై కంపెనీల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కంపెనీల యాజమాన్యాలు సిమెంటు ధరలను తగ్గించేదుకు నిర్ణయం తీసుకున్నాయి. పేదలకు ఇళ్ల నిర్మాణం సహా ప్రభుత్వం చేపట్టే పనులు, పోలవరం ప్రాజెక్టు పనులకు రేట్లను తగ్గిస్తున్నట్టుగా సిమెంటు కంపెనీలు ప్రకటించాయి. పొజొలానా పోర్టబుల్ సిమెంట్ (పీపీసీ) బస్తా ధరను రూ.225లుగా, ఆర్డినరీ పోర్ట్ సిమెంట్ ధరను రూ.235లుగా నిర్ణయించాయి. 201516 నుంచి 20192020 మధ్యకాలంలో ఏ సంవత్సరంతో పోల్చినా ఈ ధరలు తక్కువగా ఉన్నాయి. ప్రస్తుత మార్కెట్లో సిమెంటు ధరలు రూ. 380 వరకూ ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు చేపడుతున్న పనులకోసం ఈ ఏడాది అవసరమైన సిమెంటు వివరాలను కంపెనీ ప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తెలియజేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖకు 40 లక్షల మెట్రిక్ టన్నులు, పంచాయతీరాజ్ శాఖ 25లక్షల మెట్రిక్ టన్నులు, జలవనరుల శాఖ 16.57 లక్షల మెట్రిక్ టన్నులు, మున్సిపల్‌శాఖ 14.93 మెట్రిక్ టన్నులు... తదితర శాఖలు కలిపి మొత్తంగా 1,19,43,237 మెట్రిక్ టన్నుల అవసరాలు ఉంటాయని వివరించారు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనులు అని, అలాగే పేదలందరికీ ఇళ్లనిర్మాణం రూపేణా గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. సిమెంటు ఉత్పత్తి, పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తరువాయి 2లో..

## త్వరలోనే వర్చువల్ కోర్టులు

- థర్మల్ స్క్రీనింగ్ సైతం కోర్టు బయట ఏర్పాటు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల పరిష్కారం
- 'సుప్రీం' సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ: కోవిడ్-19 మహమ్మారి రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతుండడంతో సుప్రీంకోర్టు సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే వర్చువల్ కోర్టులను తరువాయి 2లో..

## ఉద్యోగులకు ఇంటివద్దనుంచే పని

### నెటిజన్ నిర్ణయంపై ప్రధాని హర్షం



న్యూఢిల్లీ: కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు తనవంతు బాధ్యత తీసుకున్న ఓ నెటిజన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. తెలివైన నిర్ణయమంటూ సదరు ట్వీట్‌ను రిట్వీట్ తరువాయి 2లో..

## ఎన్నికల వాయిదా నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఎన్నికల కమిషనర్‌కు సీఎస్ లేఖ
- ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని

వార్త 2వ పేజీలో..



## ఎన్నికల ప్రక్రియను యథావిధిగా కొనసాగించాలి

- ఎన్నికలు వాయిదాపై సుప్రీంలో పిటిషన్ దాఖలు
- ఈసీ ఉత్తర్వులు కొట్టివేయండి
- నేడు విచారించనున్న జస్టిస్ లలిత్

న్యూఢిల్లీ : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తూ తీసుకున్న ఉద్దేశపూర్వక నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను యథావిధిగా కొనసాగించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలను వాయిదా వేస్తూ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేయాలని పిటిషన్‌లో పేర్కొంది. రమేష్ కుమార్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని తెలిపింది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం మంగళవారం విచారణ చేపట్టనుంది. ఈ మేరకు నేటి కేసుల విచారణ జాబితాలో చేర్చాలని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌ను జస్టిస్ లలిత్ ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిలుపుదల అంశాన్ని జస్టిస్ లలిత్ ధర్మాసనం ముందు ఏపీ ప్రభుత్వ తరపు న్యాయవాదులు ప్రస్తావించనున్నారు. మరోవైపు ఎన్నికలను షెడ్యూల్ ప్రకారమే నిర్వహించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో దాఖలైన లంచ్‌మోషన్ పిటిషన్ హైకోర్టు విచారణకు స్వీకరించింది. కాగా ఎన్నికల ప్రక్రియ ఈనెల 31లోగా ముగించకపోతే.. స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 వేల కోట్లకు పైగా రాకుండా ఆగిపోయే తరువాయి 2లో..

## ఎన్నికల కమిషన్ ప్రకటనతో ప్రజలు నవ్వుకుంటున్నారు

- కుంటిసాకులతో ఎన్నికలు వాయిదా తగదు
- ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం : రాష్ట్ర ఎన్నికల అధికారి పరిపాలనలో జోక్యం చేసుకుంటే ముఖ్యమంత్రి ఎందుకని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ప్రకటనతో ప్రజలు నవ్వుకుంటు న్నారని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. కుంటిసాకులతో ఎన్నికలు వాయిదా వేశారని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తీరును ప్రజలంతా తప్పుబడుతున్నారని న్నారు. ఎన్నికలు నిర్వహించే విధి మాత్రమే ఈసీకి ఉంటుందని, ఎన్నికలు వాయిదా వేసినప్పుడు ఏ కలెక్టర్ ఎక్కడ ఉండాలో ఈసీ ఎలా నిర్ణయిస్తుందని, ఎవరినీ సంప్రదించకుండా ఎన్నికలు ఎలా వాయిదా వేస్తారని ప్రశ్నించారు. న్యాయస్థానాల్లో తీర్పు ఆలస్యం అవ్వడం వలన ఎన్నికలు ఆలస్యం అయ్యాయన్నారు. రాజ్యాంగబద్ధ వ్యవస్థలు తరువాయి 2లో..




## రాజకీయం, పదవులకోసం ఎంతకైనా బరితెగించే వ్యక్తి బాబు

### మంత్రి పేర్ని నాని



తాడేపల్లి: రాజకీయాలు కోసం ఎంతకైనా బరితెగించే వ్యక్తి చంద్రబాబు అని మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. సోమవారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులపై.. ఏం మాట్లాడారో చంద్రబాబు గుర్తుచేసుకోవాలని ధ్వజమెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారిని కూడా అంతు చూస్తానని బెదిరించారన్నారు. చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలని.. అధికారంలో ఉన్నప్పుడు కళ్లు తలకెక్కి మాట్లాడిన చంద్రబాబు.. ఇప్పుడు సూక్తులు చెబుతున్నారని ఆయన నిప్పులు చెరిగారు. చంద్రబాబు ప్రలోభాలకు లొంగినట్లుగా ఎన్నికల కమిషనర్ తీరు ఉందని విమర్శించారు. ఎన్నికలు వాయిదా వేస్తారని కొన్ని ప్రముఖ ఛానళ్లు ముందే చెప్పామంటున్నాయి.. ఎవరికీ అంచనా లేని అంశం ఆ మీడియాకు ఎలా తెలిసిందని ప్రశ్నించారు. రాజ్యాంగానికి లోబడే ఎన్నికల కమిషనర్ తరువాయి 2లో..

## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించండి

### రాజ్యసభ జీరో అవర్‌లో రైల్వే మంత్రికి వి.విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ: విశాఖపట్నం కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియను వేగిరపరచి త్వరతగతిన కార్యకలాపాలు ప్రారంభిచవలసిందిగా వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి సోమవారం రాజ్యసభ జీరో అవర్‌లో రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరచిన హామీలలో భాగంగా విశాఖపట్నం కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి. అందుకు అనుగుణంగానే విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే మంత్రి గత ఏడాది ఫిబ్రవరి 27న అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడి ఏడాది కావస్తున్నా ఇప్పటి వరకు కొత్త రైల్వే జోన్ కార్యకలాపాలు ఆరంభం కాలేదని అన్నారు. కొత్త రైల్వే జోన్ వలన అనేక పోర్టులు కలిగిన ఆంధ్రప్రదేశ్‌కు రైలు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతోపాటు, సరుకుల రవాణా ద్వారా ఆర్థికంగా రాష్ట్రానికి ఊతమిచ్చినట్లుతుందని విజయసాయి రెడ్డి తెలిపారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమైతే ఏటా 13 వేల కోట్ల రూపాయల ఆదాయంతో ఇది దేశంలోనే అత్యంత లాభదాయక రైల్వే జోన్ అవుతుందని ఆయన చెప్పారు. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం తరువాయి 2లో..

# దళిత ధిక్కార స్వరం - కలేకూరి కవిత




రాజాం : దళితుల్లోపుట్టి,సమాజం పెట్టిన బాధల్ని అనుభవించి,సమాజాన్ని ధిక్కరిస్తూ కలేకూరి ప్రసాద్ కవిత్వాన్ని రాశాడని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థి రాంబార్కి రవితేజ చెప్పారు.ఆదివారం రాజాం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో రాజాంరచయితలవేదిక 67 వ సమావేశం జరిగింది.ఆ సమావేశంలో రవితేజ ''ధిక్కార స్వరం - కలేకూరి కవిత'' అనే అంశంపై ముఖ్యప్రసంగం చేశారు.దళితులు పడేబాధలకు 'కలేకూరి' సమాజంనుండి సానుభూతిని కోరలేదని,సమాజాన్ని ధిక్కరించి కవితలు రాశాడని ఆయన వివరించారు. తొలుత దళితేతరులు దళితులపై సానుభూతితో కవిత్వం రాశారని, 1985 తరువాత తాము పడుతున్న బాధలవల్ల స్వానుభవంతో దళితులే సమాజంపై తిరగబడి కవిత్వాన్ని రాస్తున్నారని రవితేజ చెప్పారు. అణచివేతకు గురైనవాడెవడైనా దళితుడే అన్న భావన కలేకూరిదని ఆయన చెప్పారు. భారతీయ సమాజంలోని కులవ్యవస్థను గుర్తించకపోవడం వల్లనే కమ్యూనిజం వెనుకబడిందని, దళితేతర నేపథ్యాన్ని, సమాజంలోని వర్గదృక్పథాన్ని చూడకపోవడం వలనే దళితఉద్యమం వెనుకబడిందని రవితేజ అభిప్రాయపడ్డారు. మారుతున్న సమాజపోకడలకు అనుగుణంగా కొత్తప్రశ్నలతో అభ్యుదయవాదులు ముందడుగు వేయాలని,లేదంటే సామాజికరుగ్మతలు పెచ్చుపెరుగుతాయని ఆయన హెచ్చరించారు. పిళ్లా తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేదిక నిర్వాహకుడు గార రంగ నాథంతోపాటు ఇతర సభ్యులు రవితేజను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డి.రామప్పడు, నల్లపాటి రాజశేఖర్,యువకవి కుదమ తిరుమలరావు,పెంకి దయానిధి నాయుడు,ఒమ్మి రమణమూర్తి,అల్తి మోహనరావు,నేతేటి గణేశ్వరరావు,ఉరిటి గున్నేశ్వరరావు,పెంకి చైతన్య కుమార్,రెడ్డి మోహన రావు, పాండ్రంకి శ్రీనివాసరావు, యల్.చంద్రశేఖర్, సమతం మహేశ్వర రావు, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, మజ్జి నాగరాజు, సత్యవరపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి శ్రీరామరక్ష



అనకాపల్లి : ప్రజా సంక్షేమ పథకాలే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి శ్రీరామరక్షణ అని, 80 వ వార్డు వైసీపీ అభ్యర్థి కొణతాల నీలిమ అన్నారు. సోమవారం 80 వార్డులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో వార్డు ప్రజలు అడుగడుగునా హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీదేనని తెలియజేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలతో అభివృద్ధి సాధ్యమని, ప్రతీ ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. తనను అఖండ మెజార్టీతో గెలిపిస్తే 80 వ వార్డు ప్రాంత అభివృద్ధికి తన సాయశక్తుల పనిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వై ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి కొణతాల భాస్కరరావు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు చేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోరిబిల్లి ఆరుద్ర, కోరిబిల్లి పరి, మళ్ల శ్రీను, కర్రి చిన్నఅప్పల నాయుడు, కాండ్రే గుల చందు, కర్రి అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే 82 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందపాటి సునీత సోమవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. . అంజయ్య యకాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి. జగన్మోహన్ రెడ్డి ఇ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. అడుగడుగునా హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మందపాటి రామరాజు. ఆకుల సతీష. నంబర్ అప్పారావు. మెల్లి పాక దుర్గ. సూరిబాబు. ఎస్ కే వాసు . జయరాం. కోడూరి రమణ.పలక రాము..వార్డు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయానికి వచ్చే వారు మాస్కులు దరించాలి

***నూకాంబిక ఈవో అన్నపూర్ణ***



అనకాపల్లి : నూకాంబిక అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు భద్రత కోసం మాస్కులు, స్కార్పులు జెబి రూమాలను ధరించి రావాలని, ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. అన్నపూర్ణ విజ్ఞప్తి చేసారు. ఆమె సోమవారం స్దానిక విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 22 నుండి వచ్చే నెల 22 వరకు అమ్మవారి కొత్త అమావాస్య జాతర జరుగుతుందన్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి ఆలయానికి వస్తారని, అయితే కరోనా వైరస్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపద్యంలో భక్తులు మాస్కులు దరించి, రావాలని సూచించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వైరస్ ప్రభావం తగ్గింపు నిమిత్తం ఈసూచనలు చేయడం జరిగిందన్నారు. దశలవారీగా భక్తులను లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తులు సహకరించాలని, అన్నపూర్ణ విజ్ఞప్తి చేసారు.

## కాలువలో పూడిక తొలగింపు

నాతవరం : తాండవ జలాశయం ప్రధాన కాలువల్లో పూడికలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.10లక్షల అంచనాతో కుడి, ఎడమ ప్రధాన కాలువల్లో చెత్తను తొలగిస్తున్నట్టు డిఇ రాజేంద్రకుమార్ తెలిపారు. మేజర్ కాలువల్లో కూడా చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల మధ్యలో విస్తరించిన ఈ కాలువల్లో ప్రజలు వేస్తున్నారని, దీనిపై అవగాహన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, ఎడ్లబండ్లు స్వాదీనం

కోటవురట్ల : కోటవురట్ల మండలంలో కైలాసపట్నం వరహానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను, రెండు ఎడ్లబండ్లను పోలీసులు పట్టుకున్నారు. అనుమతి లేకుండా ఈ ఇసుక తీసుకెళ్తున్నారని మొబైల్ టీంపోలీసులకు స్థానికులు సమాచారం అందించారు.

వాటిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. వాటిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. వాటిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఇసుక ట్రాక్టర్లను, ఎడ్లబండ్లను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై సురేష్‌కుమార్ తెలిపారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

గొలుగొండ : ఎపిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 2019-20 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఎపి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రవేశ ప్రకటన విడుదలచేసింది. పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే బాలబాలికలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎస్సీ, ఎస్సీ(దళిత క్రైస్తవులు), ఎస్టీ, బిసి, ఇతర వెనకబడ్డ వర్గాలకు చెందినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు వారివారి జిల్లాల పరిధిలోని గురుకులాల్లో ప్రవేశాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. పదో తరగతిలో తెలుగు మీడియం అభ్యర్థులు కూడా ఇంగ్లీష్ మీడియం ఇంటర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 2019, ఆగస్టు 31 నాటికి 17 సంవత్సరాలు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం లక్ష రూపాయలకు మించకూడదు. ప్రవేశాలు కోరువారు మార్చి 12 నుంచి 26 వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

## వేసవి దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలకు ఒంటి పూట సెలవులు ఇవ్వాలి

***అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు అప్పలరాజు***



నర్సీపట్నం : వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఒంటి పూట సెలవులు ఇవ్వాలని అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటియుసి) జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ ప్రస్తుతం విపరీతమైన ఉష్ణోగ్రత నేపథ్యంలో అంగన్వాడీలకు ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఒంటి పూట సెలవులు వేసవి సెలవులు ఇప్పించేందుకు జిల్లా కలెక్టర్‌కు, ఐసిడిఎస్ పిఒతో చర్చించి మంజూరు చేయాలని కోరారు. అంగన్వాడీ ఖాళీలు భర్తీ చేయకపోవడం వల్ల చాలా కేంద్రాల్లో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున అత్యవసరంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు ఆర్.సత్యవతి, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన తపోవనం స్వామీజీ

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని తపోవనం స్వామి పరమహంస పరివ్రాజకాచార్య సద్గురు సచ్చిదానంద సరస్వతి మహా స్వామీజీ శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో త్రినాధరావు,ఏసి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## త్వరలోనే వర్చువల్ కోర్టులు

అందుబాటులోకి తీసుకురానున్నట్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి న్యాయవాదులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసులను వాదించవచ్చునని ఆయన తెలిపారు. కోర్టులు అనారోగ్యాన్ని వ్యాప్తిచేసే ప్రదేశాలుగా ఉండరాదన్నదే మా ఉద్దేశ్యం.. అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఇప్పటికే 143 దేశాలను చుట్టేసిన కరోనా వైరస్ కారణంగా... ప్రపంచ వ్యాప్తంగా 5 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే కోర్టు రూముల్లోకి పరిమిత సంఖ్యలో మాత్రమే లాయర్లు, వ్యాజ్యకారులు, పాత్రికేయులకు ప్రవేశం కల్పిస్తున్నారు. సోమవారం సుప్రీంకోర్టు బయట థర్మల్ స్క్రీనింగ్ సైతం ఏర్పాటు చేయడంతో ప్రవేశ ద్వారాల వద్ద పెద్ద సంఖ్యలో క్యూలైన్లు కనిపించాయి. కాగా కరోనా వ్యాప్తిని నిరోధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని హైకోర్టులతోనూ చీఫ్ జస్టిస్ ఎస్ఏ బాబ్డే తరచూ సమీక్షిస్తున్నట్టు జస్టిస్ చంద్రచూడ్ వివరించారు. ఇకపై కేసులను డిజిటల్ రూపంలో ఫైల్ చేయడం, వర్చువల్ కోర్టుల ద్వారా విచారణ జరపడం తదితర చర్యలు తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు. కాగా ప్రజలు ఎక్కువ సంఖ్యలో గుమిగూడరాదంటూ ఈ నెల 5న ప్రభుత్వం సూచించిన నేపథ్యంలో... ప్రస్తుతం అత్యవసర కేసులను మాత్రమే విచారించాలని సుప్రీంకోర్టు గతవారం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

## స్ఫూర్తి ప్రదాత పొట్టి శ్రీరాములు

స్ఫూర్తి అని సీఎం జగన్ ట్వీట్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక ృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో...

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మంత్రి అనిల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళర్పించారు. పొట్టి శ్రీరాములు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ప్రాణత్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేసుకున్నారు.

## గొప్ప సంకల్పంతో ముందుకెళ్తున్నాం

రాకుండా చూడాలన్నారు.

అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణాలు..

పేదలకు 26.6 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నామని, ఈ పట్టాలు తీసుకున్నవారితోపాటు సొంతంగా స్థలాలు, పట్టాలు ఉన్న పేదలకు పెద్ద మొత్తంలో ఇళ్ల నిర్మాణం చేపట్టబోతున్నామని కంపెనీ ప్రతినిధులకు సీఎం జగన్ తెలియజేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. తక్కువ ధరలతో ఇచ్చే సిమెంటు బ్యాగు ప్రత్యేకంగా వేరొక రంగులో ఉండాలన్నారు. అలాగే ప్రభుత్వ విభాగాలు తమ అవసరాలను సంబంధిత జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తాయని, కలెక్టర్ ద్వారా ఈ సిమెంటు పంపిణీ అవుతుందని సీఎం స్పష్టం చేశారు. నాణ్యతా నిర్ధారణ అయ్యాకే చెల్లింపులు జరుగుతాయని సీఎం తెలిపారు.

ప్రభుత్వానికి సహకరిస్తాం..

పేదలకు ఇళ్ల నిర్మాణం సహా, వివిధ ప్రభుత్వ పనులు, పోలవరం ప్రాజెక్టులకు సిమెంటు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని సిమెంటు కంపెనీ ప్రతినిధులు స్పష్టంచేశారు. అవసరాలమేరకు పంపిణీ అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సమస్యల పరిష్కారానికి కంపెనీల తరపునుంచి ఇద్దరు ముగ్గురితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని సిమెంటు కంపెనీల ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో జువారి సిమెంట్, భవ్య, సాగర్, కేసీపీ, రైన్, భారతి, అల్ట్రాటెక్, జేఎస్‌డబ్ల్యూ, శ్రీ చక్ర, ఇండియా, మై హోం, రాంకో, పెన్నా, దాల్మియా, ఆదిత్యా బిర్లా, చెట్టినాడ్, పాణ్యం, పరాశక్తి, ఎన్‌సీఎల్ తదితర కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంస్కృత భాషకు జీవం పోయాలి

విద్యాలయాలు పదేసి గ్రామాలను ఎంపిక చేసి ఈ గ్రామాల్లో సంస్కృత భాష ప్రోత్సాహానికి కృషి చేయాలని అన్నారు. ఈ బిల్లు ఆమోదం ద్వారా తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యా పీఠ్‌కు కేంద్రీయ విశ్వవిద్యాలయం హోదా లభిస్తున్నందుకు ఆయన హర్షం ప్రకటించారు. విద్యా పీఠ్‌లో ఖాళీగా ఉన్న అనేక అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

## ఉద్యోగులకు ఇంటివద్దనుంచే పని

చేశారు. దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతున్న నేపథ్యంలో సోమవారం అశు ముగ్లికర్ అనే ఓ నెటిజన్ ట్విటర్లో స్పందిస్తూ.. నా సమావేశాలన్నీ రద్దు చేసుకున్నాను. ఉద్యోగులంతా ఇంటి వద్ద నుంచే పనిచేస్తున్నారు. ఆఫీసుకు తాళం వేశాం. బిజినెస్ ప్రయాణాలన్నీ నిలిపివేశాను. ఒక బాధ్యతాయుతమైన యజమానిగా పౌరులు, వారి భద్రతకే నా ప్రథమ ప్రాధాన్యం. నివారణే ఉత్తమం.. అని పేర్కొన్నారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ... ఇది తెలివైన నిర్ణయం. అనవసరమైన ప్రయాణాలు రద్దు చేసుకోవడం.. పదిమందిలో తిరగడాన్ని తగ్గించుకోవడం... స్వాగతించదగిన చర్యలు... అని పేర్కొన్నారు.

## ఎన్నికల కమిషన్ ప్రకటనతో ప్రజలు నవ్వుకుంటున్నారు

ప్రభావితం చేయబడుతున్నాయన్నారు. ఎన్నికల నోటిఫికేషన్, విధివిధానాలు అమలుచేయడం వరకే ఎన్నికల కమిషన్ పాత్ర ఉంటుందని చెప్పారు. జాతీయ విపత్తులు ఏర్పడితే ప్రభుత్వ యంత్రాంగం సూచనల మేర నిర్ణయం ప్రకటించాలన్నారు. 'ఇది కరోనా వైరసా.. కమ్మోనా వైరాసా!!..' అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ జోక్యం చేసుకుని రాజ్యాంగ వ్యవస్థలను కాపాడాలని కోరారు.

## ఎన్నికల ప్రక్రియను యథావిధిగా కొనసాగించాలి

ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిర్ణయం వల్ల రాష్ట్రానికి నష్టం తప్పదని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన నిర్ణయంపై న్యాయపోరాటానికి దిగింది.

## రాజకీయం, పదవులకోసం ఎంతకైనా బరితెగించే వ్యక్తి బాబు

ప్రవర్తించాలన్నారు. విచక్షణాధికారాన్ని ధర్మబద్ధంగా వాడనప్పుడు విలువ ఇవ్వరన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించకుండానే నిర్ణయం ఎలా తీసుకుంటారని నాని మండిపడ్డారు. మీడియాను నిర్వీర్యం చేసిన ఘనత కూడా చంద్రబాబుదేనన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషనర్ సజావుగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. వైఎస్ జగన్ పాలనపై చంద్రబాబుతో బహిరంగ చర్చకు సిద్ధమని పేర్ని నాని సవాల్ విసిరారు.

## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించండి

తదితర పోర్టులకు సేవలందించడం ద్వారా ఈ రైల్వే జోన్ అత్యధిక ఆదాయం ఆర్జించే అవకాశం ఉందని అన్నారు. రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభిస్తే రాష్ట్రంలోని పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అందువలన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సాధ్యమైనంత త్వరలో కార్యకలాపాలు ప్రారంభించవలసిందిగా ఆయన రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల వాయిదా నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని

అమరావతి: ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలను యథాతథంగా కొనసాగించాలని కోరతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. కరోనా వైరస్ సాకుతో ఎన్నికలు ఆరు వారాల పాటు వాయిదా వేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎస్ కోరారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సర్వసన్నద్ధంగా ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ప్రజారోగ్యం బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిందని, కరోనా వ్యాప్తి కట్టడికి ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలను చేపట్టిందని లేఖ ద్వారా ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎన్నికలను ఆరు వారాల పాటు వాయిదా వేస్తూ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆదివారం అనూహ్య నిర్ణయం తీసుకున్న విషయం తెలిసింది.

ఈ నేపథ్యంలో సీఎస్ లేఖస్తూ. 'ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపివుంటే కరోనాపై వాస్తవ నివేదికను అందించేవాళ్ళం.స్థానిక సంస్థల పాలకవర్గాలు కీలక పాత్ర పోషిస్తాయి. కరోనా నియంత్రణ చర్యలకు స్థానిక సంస్థలు చాలా ఉపయోగపడతాయి. మరో 3, 4 వారాల్లో కరోనా రాష్ట్రంలో వ్యాప్తి చెందకుండా ముందస్తుగా అవసరమైన చర్యలు తీసుకున్నాం. ఎన్నికల సంఘం తీసుకున్న ఎన్నికల వాయిదా నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి' అని కోరారు.

***గవర్నర్‌తో ఈసీ భేటీ..***

ఎన్నికలను వాయిదా నిర్ణయంపై ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో భేటీ కానున్నారు. సోమవారం ఉదయం పదిగంటల తరువాత వారి భేటీ జరిగే అవకాశం ఉంది. కాగా ఎన్నికలను షెడ్యూల్ ప్రకారమే నిర్వహించే విధంగా ఈసీకి ఆదేశాలు ఇ వ్వాలంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇదివరకే గవర్నర్‌ను కోరిన విషయం తెలిసిందే. దీంతో? వీరి భేటీపై ప్రాధాన్యత సంతరించుకుంది.

అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి

కరోనా రాకుండా ముందుజాగ్రత్త చర్యగా

# హెూమియో మందు పంపిణీ



షీలానగర్: కరోనా వ్యాధి సోకకుండా ముందుజాగ్రత్త చర్యగా ఉండేందుకు షీలా నగర్ ఆప్కే అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో శబరి హోమియో క్లినిక్ వారి సౌజన్యములో కరోనా వ్యాధి నిర్మూలనకు నివారణ మెడికల్ క్యాంప్ నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం షీలానగర్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో హెూమియో మందులు పంపిణీ చేయడం జరిగింది. సిపిఎం పార్టీ బలపర్చిన జీవీఎంసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థి జి.సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే కార్యక్రమములు .నూతనంగా ఎన్నికైన షీలా నగర్ ఆప్ కిప్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మొదటగా చేస్తున్న ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం అన్న కార్యక్రమంలో సోమవారం షీలా నగర్ కమ్యూనిటీ హాల్ నందు జరిగింది. డాక్టర్ కృష్ణావతారమూర్తి, డాక్టర్ రామారావు విచ్చేసి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ. ఈ వ్యాధి లక్షణాలు నివారణకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు చెప్పారు. ఉదయం పరగడుపున 4 మాత్రలు చొప్పున మూడు రోజులు కుటుంబ సభ్యులందరూ తీసుకోవాలని అన్నారు. వేసుకున్న తర్వాత అరగంట వరకు ఏమి తినకూడదు అని అన్నారు. ఈ మందు ప్రభావం కారణంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు .సెక్రటరీ వై.సత్యవతి, అధ్యక్షులు జి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధి ఎక్కువగా ఉందని అని అన్నారు. విశాఖలో ఈ వ్యాధి లేనప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ హోమియో క్యాంప్ నిర్వహిస్తూ నిర్వహించామని అన్నారు. బలమైన ఆహారం తీసుకోవాలని, భోజనము ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని చెప్పారు. సహాయ కార్యదర్శి కే. కృష్ణమోహన్ అసోసియేషన్ తరఫున అందరకు ధన్యవాదాలు తెలియ చెప్పారు. షీలా నగర్ కాకుండా వెంకటేశ్వర కాలనీ ప్రక్కన ఉన్న గ్రామాల్లో ప్రజలు ఈ మందులు వినియోగించుకున్నారు.

కమిటీ సభ్యులు పి.ఎస్.ఎన్ రాజు , ఎస్.డి.వి.ఎస్. శ్రీను, ఎస్. సుబ్బారావు, ఎన్. వెంకటేశ్వరరావు, డీ.జానకీ మరియు 200 మంది ప్రజల సోమవారం కరోనా వ్యాధి నివారణ మందులు వినియోగించారని అన్నారు. షీలా నగర్ ఆప్కే అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ వై. సత్యవతి అన్నారు.

## ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీక పొట్టి శ్రీరాములు

జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్



విశాఖపట్నం: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచారన్నారు. ఆయన ఎన్నో సంఘ సంస్కరణ కార్యక్రమాలను ప్రారంభించారని, మద్రాసు రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారని తెలిపారు. ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు అజరామరం అని, ఆంధ్ర రాష్ట్ర పోరాటంలో అసువులు బాసిన మహానుభావుడని చెప్పారు. పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యోద్యమంలో ఉప్పు సత్యాగ్రం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని జైలు జీవితాన్ని కూడ అనుభవించారని వెల్లడించారు.

ప్రేమ, వినయం, సేవ, నిస్వార్ధతలు మూర్తీభవించిన వ్యక్తి, కుల మతాలల బేధం లేకుండా అందరూ ఒక్కటే అని ఆనాడే చాటి చెప్పిన వ్యక్తి అని అన్నారు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని, అమరజీవి అయ్యారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. శ్రీదేవి, వివిధ విభాగాల పర్యవేక్షకులు నాగరాజు, శ్రీనివాస రావు, రత్నం, రఘురామ శేషు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేస్తే విజయ మనదే-కె కె రాజు




విశాఖపట్నం : త్వరలో జరుగుతున్న జీవీఎంసీ ఎన్నికల్లో అందరూ సమిష్టిగా పనిచేస్తే మన పార్టీ అభ్యర్థులు అందరూ విజయం సాధించటం తధ్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అన్నారు. సోమవారం బాలయ్య శాస్త్రి లేఔట్ లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గ వై కా పా కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కె కె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ జీవీఎంసీ ఎన్నికల్లో సామాజిక రాజకీయ అంశాలను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులను నిర్ణయించడం జరిగిందని మన అభ్యర్థులను విజయానికి ప్రతీ ఒక్కరూ సమిష్టిగా పనిచేస్తే తప్పక విజయం సాధించి తీరుతామని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం మరియు మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఈ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## సామాజిక ప్రగతిలో స్వచ్ఛంద సంస్థలది చురుకైన పాత్ర



విశాఖ సిటీః స్వచ్ఛంద సంస్థల్ చురుకైన పాత్ర ప్రోత్సహించడం ద్వారా సమాజంలోని అనగారిన వర్గాల సంక్షేమం కొనసాగుతుందని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి పేర్కొన్నారు. మదర్ తెరిసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పబ్లిక్ లైబ్రరీలో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఈ సమాజం కోసం ఎంతోకొంత ఇతోధికంగా సేవలు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకురాలు ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, అధ్యాపకురాలు జయలక్ష్మి, ఆంధ్ర విశ్వకళా పరిషత్ అధ్యాపకులు ప్రొఫెసర్ విశ్వనాథం, ప్రొఫెసర్ ప్రేమానందం, హాస్యనటులు ఇమంది ఈశ్వరరావు, గణిత ఉపాధ్యాయులు పట్నాయక్ ఓంకార్, బుల్లయ్య కళాశాల లెక్చరర్ గౌస్ తదితరులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సామాజిక సేవ అంటే మదర్ తెరిసా గుర్తొస్తుందని, మదర్ తెరిసా సేవలను ఈ జాతి యావత్తు ఎన్నటికీ గుర్తుంచుకుంటుంది అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలకు మెమొంటో శాలువాలతో సత్కరించారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో కరోనా కట్టడిక చర్యలు



ఆలయ ఉపకలెక్టర్

కార్యనిర్వహణాధికారిణి యస్.జె. మాధవి

బురుజుపేటః శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, బురుజుపేట, విశాఖపట్నం నందు ముందు జాగ్రత్త చర్యగా సోమవారం కరోన వైరస్ అనారోగ్యాని కల్గించే క్రిములు మరియు వైరస్ ప్రబలకుండా సోమవారం సిబ్బందిచే సోడియం బైకార్బనేట్ ద్రావణంతో ఆలయ మంతా శుభ్ర పరచుట జరిగినది. శ్రీ అమ్మవారి ఆలయమునకు విచ్చేయు భక్తులకు ఆలయమునందు కరోన వైరస్ ప్రబలకుండా తీసుకొనవలసిన చర్యలు యొక్క వివరములు తెలియజేస్తూ ఫ్లెక్సీ హోర్డింగ్స్ ఏర్పాటు చేయుట జరిగినది. శ్రీ అమ్మవారి నిత్య అన్న దానం విభాగము నందు అన్న ప్రసాదము స్వీకరించుటకు వచ్చు భక్తుల కొరకు చేతులు శుభ్రపరచుకొనుట నిమిత్తం సానిటైజర్ ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమములో ఆలయ ఉపకలెక్టర్ కార్యనిర్వహణాధికారిణి యస్.జె. మాధవి, సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, వి.బి.వి. రమణ మూర్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు తీరాలంటే ఫ్యాను గుర్తుకే ఓటేయండి

74వ వార్డులో వైసిపి అభ్యర్థి వంశీ రెడ్డికి ప్రజానీరాజనం



గాజువాక: గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం 74వ వార్డు దల్లివానిపాలెంలో వైసీపీ అభ్యర్థి తిప్పల వంశీరెడ్డికి స్థానిక ప్రజలు అడుగడుగునా హారతులు పట్టారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి వార్డు ప్రజలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని వంశీ రెడ్డి అన్నారు. అలాగే సంక్షేమ పధకాలు, పింఛన్లు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరుతున్నాయా? అని కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్ల విస్తరణ, డ్రైనేజీలు, కాలువలు అభివృద్ధి జరగాలి అంటే ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తిప్పల వంశీరెడ్డి కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దల్లి పైడికొండ, గొందేసి సత్యారావు , ఆనంద్ రెడ్డి, రెడ్డి బాబు, బైరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా (కోవిడ్-19) వ్యాధి నియంత్రణపై విస్తృత స్థాయి అవగాహన కల్పించండి

- జివిఎంసి కమిషనర్ పి.కోటేశ్వరరావు



విశాఖపట్నం :- విశాఖపట్నంలో కరోనా (కోవిడ్- 19) వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టేలా ఇంటింటి సర్వే ద్వారా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం జరపాలని జివియంసి కమిషనర్ పి.కోటేశ్వరరావు అన్నారు. సోమవారం కరోనా వైరస్ విశాఖనగరంలో వ్యాప్తి చెందకుండా తీసుకుంటున్న చర్యలుపై జోనల్ కమిషనర్లతో జివిఎంసి సమావేశమందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనరు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా కమిషనరు మాట్లాడుతూ జోన్ల వారీగా కరోనా వైరస్‌పై అవగాహన పరుచుటకు ఏర్పాటు చేసిన బృందాలు ఇంటింటి సర్వేలో ఎన్ని ఇళ్లు సర్వే చేశారు? ఎన్ని చేయవలసి ఉన్నాయి? ఇతర దేశాల నుండి వచ్చిన ప్రయాణీకుల నివాస స్థలాలను ఎన్ని గుర్తించారు? తదితర విషయాలను సంబంధిత జోనల్ కమిషనర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నగరంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా, ఈ వైరస్ వలన ఆందోళన అవసరంలేదని అందుకు ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడితేచాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అందరు జోనల్ కమిషనర్లును, ఆధికారులను ఆదేశించారు. జోనల్ స్థాయిలో, ప్రతి ఇంటిలో ఈ వైరస్‌పై అవగాహనపరుచుటకు ఎ.ఎన్.ఎమ్, ఆశావర్కర్లు వాలంటీర్లు గల ముగ్గురు బృందం ద్వారా ఇంటింట సర్వే జరపాలని అవసరమైనచోట శానిటరీ సెక్రటరీలను ఈ బృందంలో నియమించాలని కమిషనర్ అన్నారు. నగరానికి ఇతర దేశాల నుండి వచ్చిన ప్రయాణీకుల జాబితా ద్వారా వారు నివసిస్తున్న చోటకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని, పరిస్థితి విషమంగా ఉన్నట్లయితే వారిని బయటకు వెళ్ళనీయకుండా ఇంటిలోనే ఉండేటట్లు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆధికారులకు సూచించారు.

జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి తిరుపతిరావు, జివియంసి ప్రధానవైద్యాధికారి సమిష్టిసహ కారంతో విధులు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలన్నారుఅనంతరం జాయింట్ కలెక్టరు మరియు కరోనా నియంత్రణ కోఆర్డినేటర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ కోవిడ్- 19 మన రాష్ట్రానిది కాదని, ఇతర దేశాల నుండి వచ్చిన వారి ద్వారా ఇది వ్యాపిస్తోందని అన్నారు. ప్రజల అవగాహన కొరకు ఒక కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి, డిఎమ్ఓహెచ్, సిఎంఓహెచ్ నిరంతరం పర్యవేక్షిస్తూ సంక్షిప్త సమాచారాన్ని అందచేయాలన్నారు. ఇంటింటి సర్వే చేస్తున్న అవగాహన బృందాలు ఇంటింటి సర్వే వివరాలను పూర్తి సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాప్‌లో నమోదు చేయాలన్నారు. అధికారులు, ఉద్యోగులు చిత్త శుద్ధితో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు ఏ.వి.రమణి, డా.వి.సన్యాసిరావు, డిఎమ్ అండ్ హెచ్ ఓ తిరుపతిరావు, యుసిడి ప్రాజెక్టు డైరక్టరు వై.శ్రీనివాసరావు, బయాలజిస్టు పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికలో ప్లేసెమెంట్ వీక్

మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెంలో గల సాంకేతిక కళాశాల యందు వికాస జాబ్స్ వారి ఆధ్వర్యంలో సాంకేతిక ప్లేసెమెంట్ వీక్ ను ఈ నెల 18 న నిర్వహించ నున్నామని.

ఈ ప్రాంగణ నియామకాల్లో భాగంగా అసిసెంటులే, హెట్రో డ్రగ్స్, OXC, హ్యుండై మొబీస్, రైసింగ్ స్టార్ మొబైల్స్, టాలెంట్ ఎరా ఇన్ఫో, టాప్పర్.కామ్ మొదలైన కంపెనీలు పాల్గొంటాయి అని ప్లేసెమెంట్ ఆఫీసర్ కృష్ణ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాంగణ నియామకాల్లో ద్వారా 940 ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయనున్నట్లు యు. అఖిల్ గారు అన్నారు.

మరిన్ని వివరాల మరియు అర్హతలు గురించివిద్యార్థులు www.agtitpc.blogspot.com చూడవచ్చుఅన్నారు.

## మంచి విద్యను అందిస్తున్న డాన్‌బాస్కో పాఠశాల

నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్




నర్సీపట్నం : నర్సీపట్నం డాన్‌బాస్కో పాఠశాల మంచి గుణాత్మక విద్యను అందిస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం పాఠశాల 37 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాలలో గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సీపట్నం ప్రాంతంలో మంచి ఉన్నతమైన విద్యను పాఠశాల అందిస్తుందన్నారు. డాన్‌బాస్కో పాఠశాల తెలియని వారు ఎవరు ఉండరన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. మా పిల్లలు కూడా ఇక్కడే చదువుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాఠశాలకు ప్రభుత్వ పరంగా సహాయసహకారాలు అందిస్తామన్నారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జి.సాయిశైలజ, పాఠశాల కరస్పాడెంట్ పెన్విక్, మేరీ, ప్రముఖ వైద్యులు లక్ష్మీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చోరీ చేసిన నిందుతుడు అరెస్ట్

భీమునిపట్నం : తగరపువలస గత నెల 28న కిరాణా వ్యాపారి ఇంట్లో చోరీకి సంబందించిన నిందితుడిని స్థానిక నేర విభాగం పోలీసులు అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న ట్లు ఉత్తర మండల నేరవిబాగం సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం తగరపు వలస, భీమిలి రోడ్డు లో ఉన్న కిరాణా వ్యాపారి జామి నాగభూషణం ఇంట్లో ఫంక్షన్ నిమిత్తం వెళ్ళారు. కాగా ఇంటిలో ఎవరు లేని సమయం లో దొంగతనం జరిగిందని బాధితుని పిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసారు. నేదూరి వీరరాజు (40)ను పోలీసులు పట్టుకున్నారు.

# విజయభాను సంపాదకీయం

## రసాయనాలతో కాలుష్యం

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున్న ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సం రక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృషించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.

## వైసీపీలో 50 మంది కార్యకర్తలు చేరిక



అనకాపల్లి .. సిఎం జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత వైసీపీలోకి చేరుతున్నారని ఆ పార్టీ యువజవ విభాగం రాష్ట్ర కార్యదర్శి పలకా రవి అన్నారు. స్థానిక విజయరెసిడెన్సీ హెూటల్‌లో పలకా రవి ఆద్వర్యంలో సోమవారం పార్టీ ఎన్నికల ప్రచార కార్యచరణపై సమావేశం జరిగింది. ఈసందర్భంగా 84 వార్డు నుండి ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పలువురు యువకులు పలకా రవి ఆద్వర్యం లో పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి పలకా రవి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అమర్‌నాథ్ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.

ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవిఎంసీ ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోడూరు త్రినాధ్, ఎం. నాయుడు, కోరుకొండ రాఘవ, శతగోపం కుమార్, నూకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అరాచాలకు నిరసనగా జనసేన - బిజేపీ మౌన దీక్ష




అనకాపల్లి : రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పీటీసీ కార్పొరేటర్ ఎన్నికలను కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి మొదటి నుండి నిర్వహించాలని, బిజేపీ, జనసేన పార్టీలు డిమాండ్ చేసాయి. ఈమేరకు సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద నోటికి నల్ల గుడ్డలు కట్టుకుని విన్నూత నిరసన చేపట్టారు. అనంతరం బిజేపీ అధ్యక్షులు డాక్టర్ విక్రమ్, కోలపర్తి శ్రీను, శ్రీరాందాస్ గోవింద, దూలం గోపీ, తాడి రామకృష్ణ, తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో నామినేషన్ల సందర్భంగా చెలరేగిన హింసను పరిగణలోకి తీసుకుని ఎన్నికల కమీషన్ కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేసారు. మొదటి నుండి ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కరోనా వైరస్ ప్రభావంతో ఎన్నికల సంఘం, ఎన్నికలను వాయిదా వేయ డం సమంజసమేనన్నారు. అందులో భాగంగా ప్రక్రియను మొదటి నుండి ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతిపత్రం అంద జేసారు. ఈకార్య క్రమంలో పాలమరశెట్టి నాగేశ్వరరావు, పాత్రుడు, కోరిబిల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తరగతికి తగిన సామర్ధ్యాలు ప్రతీ విద్యార్థికి ఉండాలి



మాకవరపాలెం : ప్రతీ విద్యార్థి తన తరగతికి సంబంధించిన సామర్ధ్యాలు సాధజంచాలని డివిజనల్ మోనటరింగ్ మెంబరు అన్నారు. వారి తరగతికి తగిన సామర్ధ్యాలు పొందనిదే విద్యార్థులు అభ్యాసన ఫలితాలు సాధించలేదన్నారు. ఇందుకోసం వారధి అనే కార్యక్రమం రూపొందించడ జరిగిందన్నారు. ఈ కార్యక్రమం 30 రోజులు జరుగుతుందన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం.శేషగిరిరావు మాట్లాడుతూ వినోదం, ఆటల ద్వారా ఆహ్లాదకరమైన అభ్యాసన వాతావరణాన్ని కల్పించుట ద్వారా విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. సిఆర్‌పి బి.అరుణ మాట్లాడుతూ ప్రారంభ పరీక్ష పూర్తికాగానే మార్కుల రిజిస్టర్‌లో నమోదు చేసి విద్యార్థులను గ్రూపులుగా చేసి శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.వసంతి, ఎ.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## విజినిగిరి బాలభానుమూర్తికి తెలుగురత్న జాతీయ విశిష్ట ప్రతిభా పురస్కారం ప్రదానం



సింహాచలం : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదరణాలయం చారిటీస్ వేదిక క్రియేటివిటీ కల్చర్ టాలెంట్ వేరియస్ స్కిల్స్ సొసైటీ సంయుక్తంగా జాతీయ విశిష్ట సేవ ప్రతిభా పురస్కారములు మార్చి 15 వై యం హెచ్ ఏ హాల్ ఏలూరు లో ఘనంగా నిర్వహించారు. జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనభరిచిన 36 మందిని ఎంపిక చేయగా అందులో విశాఖపట్నం జిల్లా సింహాచలం పరిధి విజినిగిరిపాలెం గ్రామానికి చెందిన విజినిగిరి. బాలభానుమూర్తి కి తను చేస్తున్న సమాజ సేవలు గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ సభ్యులు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా తెలుగు రత్న జాతీయ విశిష్ట ప్రతిభా పురస్కారముతో ఘనంగా సత్కరించారు.

## మహనీయుల త్యాగాలను మరువరాదు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఆంధ్రా యూనివర్సిటీ : మహనీయుల త్యాగాలను మరువరాదని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఏయూలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతీ విద్యార్థి గుర్తుంచుకోవాలన్నారు. అటువంటి మహనీయుల స్ఫూర్తిని నేటితరం ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, క్రీడా విభాగ ఆచార్యులు విజయమోహన్, పల్లవి, మీడియా రిలేషన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ చల్ల రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాంస ఉత్పత్తుల ఆహారం వలన కరోనా వ్యాప్తిచెందదు

### మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు డా.వి.వి.కృష్ణమూర్తి వెల్లడి

శ్రీకాకుళం: చికెన్, మటన్ మరియు సముద్ర మత్స్య ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వలన కరోనా (కోవిడ్-19) వైరస్ వ్యాప్తిచెందదని డా.వి.వి.కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. భారత ఆహార పరిరక్షణ -ప్రమాణాల సంస్థ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలు ఈ మేరకు మత్స్య శాఖకు సమాచారాన్ని అందజేసినట్లు చెప్పారు. ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ వారి శాస్త్రీయ అధ్యయనం ప్రకారం కరోనా వైరస్ మనుషుల నుండి మనుషులకు మాత్రమే వ్యాప్తిస్తుందని అన్నారు. మత్స్య ఉత్పత్తులు లేదా వాటి ఆధారిత ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వలన కరోనా వైరస్ వ్యాప్తి చెందుతుందనడానికి ఎటువంటి శాస్త్రీయ ఆధారాలు లేవని నిర్ధారించినట్లు ఆయన చెప్పారు.

## వ్యక్తిగత శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

కంచరపాలెం : వ్యక్తి గత శుభ్రత తో సంపుర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసిడిఎస్ అర్బన్ -1 , సెక్టర్ -2 సూపర్ వైజర్ మానస పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 47 వ వార్డు పరిది జై ప్రకాష్ నగర్ వద్ద అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఉదయం పోషణ పక్వడా కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో పాల్గున్న ఆమే ఈసందర్బంగా మాట్లడుతూ ప్రస్తుత పరిస్థుల్లో ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రత దృష్టి సరించాలని ఎప్పటికప్పుడు చేతులను శుభ్ర పరుచుకోవాలని అన్నారు. గర్భిణీ బాలింతలు పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాగంగా పోషకాహారం తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాలకు వివరిస్తు పలు సూచనల చేశారు.. ఎక్కువగా ఆకు కూరలు తీసుకోవాలని ఎప్పటికపుడు వైద్య పరిక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. రక్త హీనతతో బాధపడుతున్న గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బాగంగా వయస్సుకి తగ్గ బరువు వున్న చిన్నారులకు బహుమతులు అందజేసారు.కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సచివాలయం మహిళా పోలీస్, గ్రామ వాలంటీరిలు పెద్ద సంఖ్యలో గర్భిణీ, బాలింత మహిళలు పాల్గొన్నారు.




## కరోనా నియంత్రణలో భాగంగా అప్పన్న భక్తులకు లఘు దర్శనం

### - సహస్ర నామార్చన సేవ తాత్కాలికంగా రద్దు - వివిధ చర్యలు చేపట్టిన సింహాచలం దేవస్థానం

సింహాచలం : ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యల్లో భాగంగా సింహాచలం దేవస్థానం పలు చర్యలు చేపట్టినట్టు ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు దేవస్థానం సిబ్బందికి భక్తులకు సూచనలు చేశారు చర్యల్లో భాగంగా భక్తులు కు 10 నిమిషాలలో దర్శనం పూర్తయ్యే విధంగా లఘు దర్శనం

ఏర్పాట్లు చేశారు దీనివలన భక్తులు దర్శనం అయిన వెంటనే బయటకు వచ్చే విధంగా ఏర్పాటు చేశారు

భక్తులు సామూహికంగా నిర్వహించుకునే సహస్ర నామార్చన సేవను తాత్కాలికంగా రద్దుచేశారు

200 రూ లతో అంతరాలయంలో నిర్వహించు సహస్ర నామార్చన సేవను అంతరాలయంలో లఘు దర్శనం గా స్వామికి మహానివేదన (రాజభోగం ) సమయాన్ని 1 గంటనుండి 20 నిమిషాలకు కుదించారు ఈ సమయంలో 100 రూ ల టికెట్ భక్తులను ధ్వజస్తంభం వద్ద 20 రూ లు ఉచిత దర్శనం భక్తులను పాత ఉత్తర ద్వారం వద్ద నిలుపుదల చేయుదురు ప్రముఖులు కు కూడా అంతరాలయంలో పూజకు బదులుగా దర్శనం మాత్రమే లభించనున్నాది విధులలో ఉన్న సిబ్బంది కచ్చితంగా మాస్క్ లు ధరించవలెనని స్వామి భక్తులు అధికంగా ఉండే అన్నదానం కేశకండన శాల వద్ద డేటాల్ మరియు క్లోరినేషన్ వాటర్ తో నిరంతరం గా శుభ్రపరచుట ప్రత్యేకంగా కాలువల్లో నీరునిలువ వుండకుండా ఉండేట్టు చేయడం ప్రత్యేకించి 12 సంవత్సరాల లోపు పిల్లలు 60 సంవత్సరాలు పై బడిన వృద్ధులు వారి మ్రొక్కులను వాయిదా వేసుకోవల సిందిగా ఉత్సవాలు సమయంలోప్రత్యక్షంగా కాకుండా మీ ఇంటివద్ద నుండే టీవీ లలో లైవ్ టెలక్యాస్ట్ ద్వారా వీక్షించాలని తీసుకున్న ఈ చర్యలువ్యాధి తీవ్రత తగ్గే వరకు వర్తిస్తాయని కనుక భక్తులు తమ మ్రొక్కులను సాధ్యమైనంత వరకూ వాయిదా వేసుకోవాల్సిందిగా మరియు భక్తులు ఎవన్మంది సహకరించాల్సిందిగా ఈఓ కోరారు.



## వైభవంగా సత్యదేవుని సన్నిధిలో 'మహావైకుంఠనారాయణ యాగం'



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యో క్షత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుండి 19వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తున్న "మహా వైకుంఠ నారాయణ యాగం" 6వ రోజు సోమ వారం కావడంతో "మహా వైకుంఠ నారాయణ యాగం"అత్యంత వైభవంగా జరిగింది.ఈ మహావైకుంఠ నారాయణ యాగానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తపోవనం స్వామి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ముందు శ్రీ స్వామివార్ని దర్శించారు.అనంతరం ఆయన మహావైకుంఠనారాయణ యాగంలో పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి యాగ నిర్వహణకు ప్రోత్సహిస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అన్నవరం దేవస్థానం సిబ్బంది చొరవ అభినందనీయమని,ప్రస్తుతం త్రాగడానికి మంచినీటి తో సహా అన్నిటికీ చాలా ఇబ్బందులు ఉంటాయని జ్యోతిష్యులు చెబుతున్న దృశ్య వేసవి తాపానికి తగ్గించడానికి,భగవంతుని కరుణాకటాక్షాలు కలగడానికి నాలుగు వేదాలు హవనం, పంచామ ృతం,యాగం నిర్వహణ వలన కొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు.సోమవారం "మహావైకుంఠనారాయణ యాగం" చతుర్వేద హవనాలతో విశేష పూజలు,అభిషేకాలు,పంచాయతన యాగాలను పండితులు వేద మంత్రాలతో పఠించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావ్వు,ఆలయ పర్యవేక్షణ అధికారి పోల్నాటి. లక్ష్మీనారాయణ మరియు వేద పండితులు, అర్చకులు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులుపాల్గొన్నారు.

**FINANCE**
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

**బిజినెస్ ఆఫర్**
అవగాహన కోసం రాజమండ్రి వచ్చి రూ.1650లతో కొన్నవారికి, కొనిపించిన వారికి బహులాభాల అపూర్వ అవకాశం.
9393068546, 6300172408

**EDUCATION**
PASS GUARANTEE COACHING
(For Discontinued Candidates)
BA/B.Com/B.Sc
MA/M.Com/M.Sc
Dip/B.Tech/Inter/10th
98662 27171
98487 21118

చదవండి
చదివించండి
విజయభాను

**CHANGE OF NAME**

I, NAMBURI SIREESHA mother of NAMBURI SAI SAHITH, my son NAMBURI SAI SAHIT (Old Name) S/o. NAMBURI RAVI KUMAR, Residing at 50-53-11/8, FNO.7, RAVI PLAZA, SEETHAMMADHARA, VISAKHAPATNAM, changing my son name from NAMBURI SAI SAHIT (OLD Name) to NAMBURI SAI SAHITH (New Name) S/o NAMBURI RAVI KUMAR henceforth my son being called as NAMBURI SAI SAHITH (New Name) for all purposes.

**పేరు మార్పు**

కాకర సరిత (పాతపేరు) C/o.సత్యనారాయణ అను నేను కాకర సరళగా నా పేరు మార్పు చేసుకునియున్నాను. అందువలన ఇకపై నా పేరు కాకర సరళగా మారినట్లు తెలుసుకొనవలెను. (గుర్తించవలెను) సంబంధితులకు సమాచారం కొరకు తెలియజేయడమైనది.
అడ్రస్ :
గణపతి టెంపుల్ పాలకొల్లు
నియర్ ఆడ్డ వంతెన
ఫోన్ నెంబర్ : 9949428052
పిన్ కోడ్ : 534260

**ప్రకటన**

లోకులు యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు గొల్లపల్లి జగన్నాయకులు S/o. గరికన్న, ఖారవెల నగర్, కొత్తపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం గారు యిచ్చిన బోగాట్ట మేరకు నా క్లయింటు బైక్ మీద యింటి నుండి బాజీ జంక్షన్ వెళ్తుండగా తే 02-03-2020దీన యింటి దస్తావేజు నెం.1599/2009. SR, గోపాలపట్నం గల డాక్యుమెంటు పోయినవి. సదరు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికిన యెడల యీ క్రింది అడ్రసుకు అందించగలరని యావన్మందికి కోరడమైనది. సదరు డాక్యుమెంటు అందజేసిన వారికి తగిన బహుమతి అందించబడును.

విశాఖపట్నం
16-03-2020

G.T.V.Malleswara Rao &
G.Narasinga Rao
Advocates
D.No.26-1-91/B
Near Durgalamma Temple
Visakhapatnam-1

**IN THE HONOURABLE COURT OF VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**A.S.23/2018**

**Between**
**Dr.E.Seetharamam** ...Appellant
**And**
**Mamidi Ramana and two others** ...Respondents
**To**
**Mudunuri Ramalinga Murthy Raju**
**Son of Rajan Raju**
**Edurlanka Village**
**I.Polavaram Mandal**
**East Godavari District**
...Respondent No.3

**NOTICE**

The above appeal is filed challenging the decree and judgment passed in O.S.422/2008 by 6th Additional Senior Civil Judge, Visakhapatnam. The said appeal stands posted to **30.03.2020** for your appearance. You are hereby called upon to appear before the Court on **30.03.2020 at 10.30 AM** either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

**M. RAMDAS**
**Advocate**
Visakhapatnam **47-11-13, Dwarakanagar**
Date:14-03-2020 **Visakhapatnam - 530 016**

**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, AT VISAKHAPATNAM**
**O.S. 267/2017**

**Between:**
**Smt.Lalam Demudamma** ...Plaintiff
**And**
**Sri Lalam Peda Appalaswamy and others** ...Defendants

**Sri Lalam China Satyam S/o Satyam, aged 48 years House No.1-49, Lalam Koduru Village, Rambilli Mandal, Visakhapatnam District.** 3rd Defendant
**Smt.Lalam Sandya W/o late Ram Babu, Household duties, Hindu, aged 35 years, R/o Janguluru of Atchuthapuram Mandal, Visakhapatnam Dist.** 4th Defendant
**Smt.Kundrupu Vijaya, W/o. Raju, aged 34 years, House No.1-49, Lalam Koduru Village, Rambilli Mandal, Visakhapatnam District.** 6th Defendant
**Lalam Santhi D/o late Satyam, and grand daughter of D-1, aged 29 years, rest -do** 7th Defendant
**Sri Lalam Sridhar, S/o.Lalam Peda Appala Swamy (D-1), Cultivation, Hindu, aged 44 years, House No.-60. Janguluru, Atchuthapuram Mandal of Visakhapatnam District.** 9th Defendant
**Sri Panjam Ashok Kumar Reddy, S/o Narayana Reddy, Business, Hindu, aged 45 years, R/o D. No. 18-8-24G/201. Madhura Nagar, Ward No-10, Tirupati, Chitturu District.** 11th Defendant
**Sri Ginjampalli Venkata Giri Prasad, S/o. late Sheshayya, Business, Plot No,201, Swathi Apartments, Beerappa Nagar, Uppal, Hyderabad City, State of Telangana.** 14th Defendant

Take notice that this suit in O.S.267/2017, is now pending on the file of the above said Honourable Court has been posted for your appearance on **Dt: 21-04-2020.** You are hereby required to appear in the above Court on **Dt: 21-04-2020. by 10.30 a.m.** without fail, either in person or through your duly authorised agent or Advocate, Failing which the case will be tried and decided setting you ex-parte. No further notice will be issued to you in this regard.

Place: Visakhapatnam **(A.V.S. BHAVANI PRASAD)**
Date: 09-03-2020 **Advocate for plaintiff**



ఆర్డీవో కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్యాలయం ఏవో తిన్నారా మరియు సిబ్బంది అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయం పరిపాలన అధికారి పి.చిన్నారావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి సిబ్బందితో కలిసి నివాళులర్పించారు.




అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ మరియు కార్యాలయ సిబ్బంది

## స్థానిక ఎన్నికల ప్రక్రియను తిరిగి చేపట్టే విధంగా

### తాజా ప్రకటన విడుదల చేయాలి : బీజేపీ డిమాండ్

విశాఖపట్నం : స్థానిక ఎన్నికల ప్రక్రియను తిరిగి చేపట్టే విధంగా తాజా ప్రకటన విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదురుగా బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. ప్రజాస్వామ్య యుతంగా ఎటువంటి అడ్డంకులు లేకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నా ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విచారించదగ్గ విషయం అని ఎమ్మెల్సీ మాధవ్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రత్యేక తాజా ప్రకటనను ప్రభుత్వం విడుదల చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు, సోషల్ మీడియా అధ్యక్షులు సన్‌మూర్తి, నగర అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నాగేంద్ర, సుబ్బరామిరెడ్డి, ఏయూ మాజీ వీసీ సింహాద్రి, బిజెవైఎం నాయకులు సురేంద్ర, రాష్ట్ర కార్యదర్శి స్థాయి కాశీ విశ్వనాధరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



39వవార్డులో టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి వాసుపల్లి దానేశ్ ప్రచారంలో భాగంగా వార్డు లోని కోట వీధి, చిలకపేట, పద్మనగర్, తారక రామనగర్, సీ హార్స్ జంక్షన్, కురూపం మార్కెట్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటన చేస్తూ ప్రజలను నేరుగా కలిసి తనకు మద్దతునివ్వమని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ నాయకులు మోదు గణ, అబ్దుల్ హనీఫ్, యసీన్ బాబ్జి, రెహంతుళ్ళ, గోవిందమ్మ, కోటేశ్వరరావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం

భీమునిపట్నం: స్థానిక నేరెళ్ల వలస కోలని లో ఒక పాన్ షాపుల్లో మద్యం అమ్ముతున్నారని సమాచారం మేరకు ఎస్. ఐ ప్రసాద్ తన సిబ్బంది తో వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అమ్మకానికి సిద్ధంగా ఉన్న పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమం లో నిందితుడు నరసింగరావు పరారయ్యాడని పోలీసులు తెలిపారు. ఎస్ ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



38వ వార్డులో కరోనా వైరస్‌పై జోన్-3 టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు బెహరా వెంకటరత్నం ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ చేయడం జరిగింది.

## సీనియర్ రాజకీయ నాయకుడు మృతి

భీమునిపట్నం : సీనియర్ రాజకీయ నాయకులు ప్రముఖ వ్యాపార వేత్త ఆంజనేయ రాజు సోమవారం మృతి చెందారు. ఈ నేపద్యంలో భీమిలి ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ ఆయన ఇంటికి వెళ్ళి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ దాట్ల పెద బాబు, డి.ఎల్.డి.ఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, అక్రమాని చిన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధికి రావద్దు

### - కరోనా వైరస్ దృష్ట్యా 12 సం.లలోపు పిల్లలు, 60 సం.ల పైబడిన వృద్దులు రావద్దు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నకు ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్య భద్రతా దృష్ట్యా శ్రీ స్వామివార్ని దర్శించుకునే భక్తులు వీలైనంత వరకు శ్రీ స్వామివారి దర్శనార్ధం మరియు వ్రతములు నిమిత్తము వచ్చువారు కరోనా వైరస్ నేపథ్యంలో 12 సంవత్సరములు లోపు పిల్లలు మరియు 60 సంవత్సరములు పైబడిన వృద్దులను దేవస్థానంనకు తీసుకొని రావద్దని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో కోరారు.ఒక వేళ అట్టివారికి మొక్కుబడులు ఉన్నట్లయితే వాటిని మూడు వారాలు వాయిదా వెసుకోలసినదిగా కోరారు.అలాగే విదే శాల నుండి శ్రీ స్వామివారి దర్శనమునకు వచ్చు భక్తులు పరిస్థితులు మెరుగుబడేవరకు యాత్రను వాయిదా వేసుకోవ లసినదిగా మరియు దేవస్థానం నకు సహకరించవలసినదిగా భక్తులను దేవస్థానం కార్య నిర్వహణాధికారి కోరారు.

### కరోనా వ్యాధి రాకుండా విద్యార్థులకు అవగాహన

గొలుగొండః గొలుగొండ గురుకుల పాఠశాలలో కరోనా పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ కన్నం నాయుడు ఆధ్వర్యంలో డెటాల్‌తో స్నానం చేయించి అవగాహన కల్పించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ముందు జాగ్రత్తలు పాటిస్తే కరోనా వైరస్ రాకుండా చూసుకో వచ్చునని సూచించారు. అనంతరం కరోనా వ్యాధి సోకకుండా హోమియో మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమా రావు, తెలుగు మాస్టర్ ఐజాక్ పాల్గొన్నారు.

## మానసికంగా సానుకూల సంసిద్ధత కలిగి వున్నపుడే

### ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు వస్తాయి : ప్రముఖ సైకాలజిస్ట్ జట్లీ



భీమునిపట్నం: స్థానిక ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్ట్ జట్లి మాట్లా డుతూ మానసికంగా సానుకూల సంసిద్ధత కలిగి వున్నపుడే ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు వస్తాయని అన్నారు. సోమవారం భీమిలి ఎపి రెసిడెన్షియల్ స్కూల్ లో పదోతరగతి విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షలు ధైర్యంగా రాసేందుకు ప్రేరణ కలిగించారు. పాఠ శాల ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో అనేక అంశాలపై అవగాహన కల్పించారు . ముఖ్యంగా విద్యార్థినులు తాము సాదించబోయే ఫలితాలపై దృష్టి పెట్టటం వలన సాధన దెబ్బతింటుందని, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని అవసరమైన జ్ఞానాన్ని గడించాలని వివరిం చారు. అనవసరమైన ఆందోళన వలన బయలాజికల్ గా కొన్ని మార్పులు జరిగి సమా ధానాలు మర్చిపోవడం జరుగు తుందన్నారు. అన్ని ప్రశ్నలకు సమా ధానాలు రాయగలననే విశ్వాసం మానసిక ప్రశాంతతతో పాటు మంచి మార్కులు తెచ్చి పెడతాయని ఆయన అన్నారు. అప్పుడప్పుడు ఓటమి ఎదురవు తుందని దానిని స్వీకరించి ప్రయత్నించే వారికి విజయా వకాశాలు ఎక్కువన్నారు. ఆకర్ష ణలు జీవితంలో నిజమైన ఆనం దాలను దూరం చేస్తాయని వివరించారు.

ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇలాంటి ప్రేరణ జీవితా లని తీర్చిదిద్దుకునే గొప్ప అవకాశం అన్నారు. జట్లిగారి కౌన్సెలింగ్ ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు కనువిప్పు కలిగిస్తుందని అన్నారు.అనంతరం ఉపాధ్యాయులు సరోజినీ, విద్యార్థినులు జట్లిని సత్కరించారు.

## బాలికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన

### విద్యాశాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు

చోడవరం : పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలను విద్యాశాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు కె.నాగేశ్వరరావు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పధకం అమలు నాణ్యతను పరిశీలించారు. విద్యార్థునిలకు పంపిణీ చేస్తున్న వేరుశెనగ ఉండలు పరిమానం మరీ చిన్నవిగా ఉన్నట్లు గుర్తించి వాటి సైజు పెంచాలని, భోజనం కౌంటర్లు రెండు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులుతో సమావేశం నిర్వహించి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈవో పి.అచ్చుతరావు, సి.ఆర్.పి, కె.వి.ఎం.నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 200మందికి ఉచిత వైద్యశిబిరం



భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత హోమియో శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారుగా 200 మంది రోగులను హోమియో వైద్యులు డాక్టర్ టి. జగన్నాథరావు, డాక్టర్ మోహన్ రావు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు .ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కరోనా వ్యాధి నిరోధక మాత్రలు ను పంపిణీ చేసారు .ఈశిబిరానికి భీమిలి పరిసర ప్రాంతాలలోని ప్రజల నుండి తరలివచ్చారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ రామ చంద్ర మూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో కలి గొట్ల బాబ్జీ, శ్రీనివాస్ కె.చంద్రశేఖర్, వి.తాతాజీ, శంకర్, అశోక్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతిలో ఘనంగా
# ముగిసిన జాతీయ యువజనోత్సవాలు అవెన్సెస్ 2కె20



భీమునిపట్నం : తగరపు వలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జరగిన జాతీయ యువజనో త్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ జాతీయ యువజనోత్సవాలకు ముఖ్య అతిథులుగా విశాఖ పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ కె.రామ మోహన్ రావు, ఎన్ఎస్ టిఎల్ డైరెక్టర్ డాక్టర్ ఓఆర్ నందగోపన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతంగా ఉండడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు అవంతి విద్యాసంస్థల ప్రెసిడెంట్ ఎం. జ్ఞానేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు విజ్ఞానంతో పాటు మానసిక శారీరక దారుఢ్యాన్ని, నైపుణ్యాన్ని ,సాంస్కృతిక మరియు కళారంగాల్లో మానసిక వికాసాన్ని పెంపొందించుకోవ్వాలని అన్ని క్రీడా సాంస్కృతిక సంగీత వంటి అనేక రంగాలలో పోటీలను నిర్వహించారు. తెలుగు చలనచిత్ర నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు వేదాల హేమచంద్ర తన మాస్ పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఉత్తరాంధ్ర లోని ఇంజనీరింగ్, డిగ్రీ, పి.జి కళాశాలల నుంచి సుమారు ఐదు వేల మంది యువజ నోత్సవాలలో పాల్గొన్నారని తెలిపారు. ఎం.వి జి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఖోఖో,కబాడీ రఘు ఇంజనీరింగ్ కాలేజ్ వాలీబాల్, త్రోబాల్ లో గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎస్.వి గణేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నందీష్,మేనేజింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, డైరెక్టర్ఎ .చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాన్యశ్రీ కాన్షీరామ్ 86వ జయంతి కార్యక్రమం

విశాఖపట్నం : బహజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్సీ రామ్ 86వ జయంతి కార్యక్రమం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, బిఎపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి లకే రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాన్సీ రామ్ భారతదేశంలో అత్యధికంగా ఉన్న బహుజనులకు, రాజకీయ చైతన్యం కలిగించిన గొప్ప మానవతావాది కాన్సీ రామ్ అన్నారు.

దేశంలో అత్యధికంగా ఉన్న బహుజనులకు రాజకీయ చైతన్యం కల్గించిన మహోన్నత వ్యక్తి కాన్షీరామ్ అని కొనియాడారు. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బిసిలు ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించి ఈ దేశ రాజకీయాలపై కొత్త చరిత్ర సృష్టించిన గొప్ప ఘనత కాన్సీరామ్ దేనన్నారు. దళిత నాయకులు కొత్తపల్లి వెంకటరమణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోణికృష్ణ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను తూచ తప్పకుండా జ్యోతిరావుపూలే నడిచారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొని యాడారు. ఈ సందర్భంగా జివిఎంసి ఎన్నికలలో బిఎ పి నుంచి కార్పొరేటర్లుగా పోటీచేసే 9 మందిని ప్రకటించారు. దీనిలో భాగంగా 9 వార్డు అదపాక శారదా, 20వ వార్డు విఠల్ లక్ష్మీనాయక్, 40వ వార్డు తంటూరి గణేష్, 47వ వార్డు చింతాడ ! అనూరాధ, 51వ వార్డు - కాకర్ల - రవిబాబు, 58వ - వార్డు జె.లక్ష్మీనాగసూర్య తనూజ, 60వ వార్డు షేక్ హుస్సేన్, 62వ వార్డు అనపర్తి సైదాసుదర్శన్, 78వ వార్డు సిమ్మెంట్ నాగభూషణరాణిల పేర్లను ప్రకటించారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్, జ్యోతీరావుపూలే, కాన్సీ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు అదపాక దాళిరాజు, ఆ కరణం తిరపుతిరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొలూరి వెంకటనర్సిం గహమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిద్దాన శ్యామలరావు, జిల్లాకో ఆర్డినేటర్ కొత్తపల్లి వెంకటరమణ, దళిత హక్కుల సమాఖ్య, దళితసేన సిటీ అధ్యక్షుడు కాకర శ్రీనివా సరావు, బిఎపి ఉత్తర నియోజక వర్గ అధ్యక్షులు తాడి సత్యనారాయణ , చింతాడ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# డయేరియాతో బాధపడుతున్న ఎక్కపడు గ్రామస్తులు



జ్వరాలు తో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎక్కగుడ గిరిజనులు

అనంతగిరి : మండలంలోని లంగుపర్తి పంచాయతీలో గల ఎక్కపడు. గ్రామం లో డయారియా తో 15.మంది కి జ్వరాలు మరియు విరేచనాలతో బాధపడుతున్నారు. దీనికి కారణం త్రాగు నీరు లేకపోవడంతో మారుమూల నుంచి కలుషితమైన నీరు త్రాగడం వలన జబ్బులు వస్తున్నాయని గిరిజన ప్రజలు వాపోతున్నారు.

హాస్పిటల్ లో చికిత్స చేయించు కుంటున్నామని కొంతమంది లంగుపర్తి పిహెచ్సిలో చికిత్స పొందు తున్నామని వారు తెలిపారు.

ఇప్పటికైనా ప్రభుత్వాధి కారులు స్పందించి మంచి నీరు ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కరోనా వైరస్ వ్యాధి నిరోధక హెూమియోపతి మందులు పంపిణీ



భీమునిపట్నం: స్థానిక ఎంహెచ్. స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వైరస్ వ్యాధి పట్ల అవగాహన కలిపించి హెూమియోపతి మందులు ఉచి తంగా పంపిణీ చేశారు. ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ ఆనంద్ కుమార్ పింగళి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశు భ్రత తో పాటుగా వ్యాధి నిరోధక హెూమియోపతి మందులు వాడటం వల్ల మనలో రోగ నిరోధక శక్తి పెరుగు తుందని దానివలన వైరస్ మన లో ప్రవేశించిన దాన్ని సులభంగా ఎదుర్కోగలమని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం సి హెచ్ సింహాచలం, ఉపాధ్యాయులు సుజాత కుమారి ఎ.రామకృష్ణ, నయిం, ఎ.శ్రీనివాసరావు, వెంకటరావు ట్రస్ట్ వాలంటీర్లు పి.మంజుల కె.సూర్యనారాయణ కె.విజయలక్ష్మి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు రీషెడ్యూల్ చేయాలి




మధురవాడ : స్థానిక ఎన్నికలకు కరోనా ఎఫెక్ట్ తగిలి వాయిదా పడటం పై జనసేన నాయకులు స్పందించారు. మహా విశాఖ 8 వార్డ్ పరిధి ఎండాడలో గల జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికే యల సమావేశంలో పార్టీ భీమిలి నియోజకవర్గ సమానవ్యకర్త పంచకర్ల సందీప్ మాట్లడుతు ఎన్నికలు వాయిదా వేయటం కన్నా, నామినేషన్ ప్రక్రియను మొదట నుండి రీషెడ్యల్ చెయ్యాలని డిమాండ్ చేసారు. అధికార పార్టీ నాయకులు తమ అభ్యర్ధులను కొన్ని చోట్ల ఎంపిటిసి, జెడ్పిటిసిల కు నామినేషన్లు కుడా వేయకుండా బెదిరించారని, విద్యావేత్త లు,గృహిని లు అభ్యర్థులు గా పోటీ చెయ్యాలన్నదే మా పార్టీ లక్ష్యమని తెలిపారు.

సచివాలయాల రంగులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును బేఖాతరు చేస్తూ ఇప్పటికి మార్చక పోవడంపై మండి పడ్డారు. ఈ కార్యాక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు క్రిష్ణయ్య, వార్డు అభ్యర్దులు నాగోతి అమరావతి, పోతిన అనురాధ, యడ్ల లక్ష్మి, శాఖారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న కవితోత్సవం

యానాం : ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా గా ఈనెల 21న యానాం కవితోత్సవం నిర్వహించనున్నట్లు కవిసంధ్య అధ్యక్షులు లు డాక్టర్ శిఖామణి, ఉపాధ్యక్షులు దాట్ల దేవదానం రాజు తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ), కవి సంధ్య యానాం సంయుక్తంగా స్థానిక కామిశెట్టి వారి వీధి లోని గీతా భవనంలో నిర్వహించనున్నారు. ఈ సాహిత్య కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రారంభ సభలో సరస్వతి సమ్మాన్ గ్రహీత, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ కే.శివారెడ్డి కీలకోపన్యాసం చేయనున్నారు. ప్రముఖ కవులు డాక్టర్ పాపినేని శివశంకర్, దర్భశయనాం శ్రీనివాసాచార్య, నామాడి శ్రీధర్, డాక్టర్ యాకుబ్, జీ.లక్ష్మీ నరసయ్య, డాక్టర్.ప్రసాద్ మూర్తి, డాక్టర్ కాళ్ళకూరి శైలజ, డాక్టర్ చల్లపల్లి స్వరూప రాణి, ఖాదర్ మొహి యుద్దీన్ తదితర కవులు ఆయా అంశాలపై ప్రసంగించనున్నారు.

# భీమిలిలో పొట్టి శ్రీరాములు జయంతి



భీమునిపట్నం : స్థానిక ఎస్‌బిఎల్ఎంఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి నాగ లక్ష్మమ్మ పొట్టి శ్రీరాములు యొక్క సేవలను గుర్తు చేస్తూ ఆయన ఏ విధంగా అమరజీవి అయ్యారు తెలియజేశారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అతను సమ్మె చేస్తూ ప్రాణాలను కోల్పోయారు అని చెప్పారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ గ్లోరీ దయా కుమారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆదర్శ్ హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యంలో స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంతి ప్రేమిమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్ల సూర్య రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు హిందీ తెలుగుభాషలో పొట్టి శ్రీరాములు జీవిత విశేషాల పై వ్యాస రచన పోటీలు నిర్వ హించారు.

# అడ్డూరులో ఘోర అగ్ని ప్రమాదం
## బాధితులకు నేతల పరామర్శ



చోడవరం-మండలంలోని అడ్డూరు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బాలిబోయిన, ఆబోతుల, బూరవారి కుటుంబాలకు చెందిన 25 పశువుల పాకలతో పాటు నోరులేని మూగ జీవాలు అగ్నికి ఆహుతయ్యాయి. 6 గేదెలు, 25 మేకలతో పాటు కోళ్ళు అగ్నికి దహన మయ్యాయి. అగ్ని ప్రమాద బాధితులను చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజుతో పాటు మాజీ ఎం.పీపీ పెదబాబు, జెడ్‌పీటీసి సభ్యులు కనిశెట్టి మత్సరాజు, స్థానిక టీడీపీ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిబాధిత పాడిరైతు కుటుంబాలకు సహకారాలందిస్తాం విశాఖడెయిరీ సిఈవో ఆడారి ఆనంద్ కుమార్**

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన విశాఖడెయిరీ పాడి రైతు కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని విశాఖ డెయిరీ సిఈవో ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. అగ్ని బాధిత కుటుంబాలను సోమవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాడి రైతుల పశువులకు భీమా వర్తించేలా చూస్తానని, అలాగే కళ్లాల వద్ద నీటి ఇబ్బంది లేకుండా రెండు బోరు వెల్స్ ఏర్పాటుతో పాటు పాడి రైతులకు కళ్లాల వద్ద షెడ్లు నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్లు శరగడం శంకర్‌రావు, స్థానిక నాయకులు వై.రమేష్, పాల సంఘం అధ్యక్షులు ఎన్.దేముడుబాబు, పి.ఎస్.బానోజీ, మాజీ సరపంచ్ నాగిరెడ్డి నారాయణమూర్తి, మాజీ ఎం.పీటీసీ సభ్యులు బాలిబోయిన దాలినాయుడు, బోర వెంకటరమణ, నాగిరెడ్డి చినకాసులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందేశమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



అన్నవరం/శంఖవరం : తూ.గో.జిల్లా శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో శ్రీ లలితా విఘ్నేశ్వర మహిళా భజన మండలి ఆద్వర్యంలో గ్రామదేవత అయిన ఇందేశమ్మతల్లి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభ వంగా జరిగింది. వేకువజాము నుండి ఆలయంలో గ్రామానికి చెందిన సకురు విష్ణుమూర్తి, నాగరత్నం దంపతులు అమ్మవారికి పలు విశేషకరమైన పూజలు, హెూమాలు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారికి భజన కార్య క్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, గ్రామస్థులు దర్శించుకుని అమ్మవారి తీర్ధ,ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇందేశమ్మతల్లి అమ్మవారి కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# సత్యదేవుని వార్షిక కళ్యాణోత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**- సత్యదేవుని కళ్యాణోత్సవాలు మే 2 నుంచి 8 వ తేదీ వరకు**

**- అధికారులు, వైధిక కమిటీ సభ్యులతో ఈవో త్రినాధరావు సమీక్ష సమావేశం**



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మే 2వ తేదీనుండి 8వ తేదీ వరకు శ్రీ సత్యదేవుని వార్షిక కళ్యాణోత్సవాలు సందర్భంగా కళ్యాణోత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏర్పాట్లుపై దేవస్థానంలోని అన్ని విభాగాల అధికారులు,వైదిక కమిటీ సభ్యులతో ఈవో త్రినాధరావు ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.దీనిలో భాగంగా శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహెూత్సవం మే 3వ తేదీన వైశాఖ శుద్ధ ఏకాదశి ఆదివారం రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ సంవత్సరం స్వామివారి కళ్యాణ పై విస్త ృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించామన్నారు.అదేవిధంగా అన్నదాన విభాగం,ట్రాన్స్ పోర్ట్,భూతాధి, ఇంజనీరింగ్, ఆలయ, పిఆర్వో,సెక్యూరిటీ సంభంధమైన విభాగాలపై అధికారులు తీసుకోబోయే నిర్వహణ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.వైదిక కార్యక్రమాలకు సంభందించిన వైదిక కమిటీ సభ్యులు త్వరితగతిన జాబితా తయారు చేసి అందించాలని ఈవో సూచించారు.సత్య దేవుని దివ్య కళ్యాణం రోజున భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రత్నగిరికి చేరుకున్న భక్తులు అందరికీ శ్రీ స్వామివారి కళ్యాణం కనులారా వీక్షించే విధంగా డిజిటల్ స్క్రీనింగ్ తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సత్యదేవుని వార్షిక కళ్యాణమునకు ఇంకా 45 రోజులు సమయం ఉన్నందున అధికారులు పక్కా ప్రణాళికలతో నిర్లక్ష్యం వహించకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ,ఏఈవోలు ప్రసాద్, సత్యవతీదేవి ,భ్రమరాంబ, పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్లు, అనకాపల్లి. ప్రసాద్,గొల్లు.సత్యనారాయణ,లక్ష్మణస్వామి మరియు వేద పండితులు ముష్టి. కామశాస్త్రి, కపిలవాయి. రామశాస్త్రి, అర్చకులు నాగాభట్ల.కామేశ్వర శర్మ,ముత్య.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోరానా వైరస్ కోసం ఉప-అభ్యర్ధన నివారణ దశలు

విశాఖపట్నం: విశాఖపట్నంలో కరోనావైరస్ వ్యాప్తిని నియంత్రించడంలో మీ సహాయం కోరుతున్నాము. వైజాగ్ అద్భుతమైన సముద్ర మరియు వాయు అంతర్జాతీయ కనెక్షన్లు కలిగిన ప్రదేశం. సమర్థవంతమైన దశలను ప్రేరేపించకపోతే వైరస్ వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక మరియు తెలంగాణతో సహా భారతదేశంలోని అనేక రాష్ట్రాలు బహిరంగ సభలను నివారించడానికి చాలా ప్రభావవంతమైన చర్యలు తీసుకున్నాయి. ఈ దశలు ప్రజల భద్రత కోసం కూడా ఇక్కడ అవసరం. బహిరంగ సభల సంఖ్యను పరిమితం చేయడం ద్వారా మరియు చలనచిత్ర మందిరాలు, జిమ్‌లు, బార్‌లు, క్లబ్‌లలో బహిరంగంగా నియంత్రించడం / ఆపివేయడం ద్వారా బహిరంగ పరస్పర చర్యలను పరిమితం చేయాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఔనూ ఇప్పటికే ఇది ఒక మహమ్మారి అని చెప్పింది.

భారత ప్రభుత్వం భారతదేశంలోకి వచ్చే ప్రయాణికులందరికీ వీసాలను నిలిపివేసింది మరియు ఇది చాలా తీవ్రమైన సమస్య అని సార్క్ దేశాలకు కూడా తెలియజేసింది.

కొన్ని సరిహద్దులు కూడా మూసివేయబడ్డాయి. దయతో ఇమ్ స్టెప్స్ తీసుకోవాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. 1) అన్ని విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు మరియు వైజాగ్ యొక్క బస్ డిపోలలో థర్మల్ థర్మామీటర్ స్క్రీనింగ్ కలిగి ఉండండి మరియు వైద్యులు బస్సు డిపోలు మరియు రైల్వే స్టేషన్లలో వచ్చే 2 నెలలు తగిన ముందు జాగ్రత్త చర్యలతో ఉంటారు. 2) అన్ని బస్ డిపోలు మరియు అన్ని రైల్వే ప్లాట్‌ఫాంలు మరియు స్టేషన్లలో ముసుగులు, చేతి తొడుగులు మరియు హ్యాండ్ శానిటైజర్‌ల సరఫరా మరియు అమ్మకం కోసం అందించండి. 3) పార్కులు / మూవీ హాల్స్ / జిమ్స్ / బార్స్ వంటి బహిరంగ ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేయడం.

4) ధృవీకరణ కోసం పూణేకి నమూనాలను పంపాల్సిన అవసరం లేకుండా వీజాగ్‌లో పరీక్షా ప్రయోగశాలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోండి. 5) అవసరమైన సహాయాన్ని కెజిహెచ్‌లోని వైద్యులతో చర్చించడం ద్వారా అత్యవసర చికిత్సల కోసం తగినంత నిల్వలను అందుబాటులో ఉంచండి. మీ రకమైన సహకారం మరియు ప్రతిస్పందన కోసం ఎదురు చూస్తున్నాము.

# టీడీపీ, జనసేన నుంచి భారీ చేరికలు



విశాఖపట్నం: సోమవారం చినవాల్తేర్ 21 వార్డ్ లో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పలువురు టీడీపీ, జనసేన నుంచి 100 మందికి పైగా వైసీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దాదాపుగా 21 వార్డ్ నుంచి ముఖ్య నాయకులు చేరికతో పార్టీలో నూతన ఉత్సాహం ఏర్పడింది. పలువురు నాయకులు మాట్లాడుతూ వంశీకృష్ణ గత 10 సంవత్సరాలు గా ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమి చెందినప్పటికి నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగించారని, అందరితో స్నేహాభావంవతో కలసి మెలసి ఉంటారని అన్నారు. వంశీకృష్ణ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలు కు చేరువ చేసి దేశంలో ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో నిలుపుటకు అందరూ కృషి చేయాలని అన్నారు..

కార్యక్రమంలో కోన రమేష్,బొట్ట ఆనంద్, చెన్న ఈశ్వర రావు, శ్రీకాంత్, రామాంజనేయులు, శ్రీను, లక్ష్మి నారాయణ, గిరిధర్, సంతోష్,ప్రభాకర్, రమణ,జమి శ్రీను, పొన్నెటి విజయకుమార్,అప్పారావు, బొత్స రమణ పార్టీ లో చేరారు.కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాతనగరం రూపరేఖలు మార్చేస్తా

## కాలుష్య నివారణకు చర్యలు చేపడతా

## 39వ వార్డు ప్రచారంలో సనపల రవీంద్ర భరత్



మాధవధార: విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 39 వార్డులో సనపల రవీంద్ర భరత్ కోట వీధి తదితర ప్రాంతాలులో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతనగరం రూపు రేఖలు మార్చే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వార్డులో ప్రధాన సమస్య అయిన కాలుష్యాన్ని నివారించే విధంగా గెలిచిన వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కాలుష్య నివారణ కోసం కృషి చేస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

## -పీసీసీ ప్రధాన కార్యదర్శి నారాయణ

సింధియా/ములగాడ: జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం జీవీయంసీ 59వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ షభ్మనమ్ ఆధ్వర్యంలో ములగాడ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్‌కు పూర్వవైభవం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. ఏపీ కాంగ్రెస్ ఆయాంలోనే అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలనే మార్చి కొత్తపేరులతో గత ప్రభుత్వం తెదేపా, ప్రస్తుత ప్రభుత్వం వైకాపా అమలు చేస్తున్నట్లు విమర్శించారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. దేశానికి కాంగ్రెస్‌తోనే మంచి జరుగుతుందని, మత తత్వ పార్టీలతో దేశం ముప్పును ఎదుర్కుంటుందని అన్నారు. పార్టీ అభ్యర్థులు ప్రతీ ఓటర్లను పేరుపేరున కలవాలని, అభ్యర్థులకు ఓటు వేసే విధంగా మలుచు కోవాలని కోరారు. అనంతరం పారిశ్రామిక ప్రాంతంలో కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో దిగిన



అభ్యర్థులను పరిచయం చేసారు. 58వ వార్డుకు చందన, 59వ వార్డుకు మహ్మద్ షభ్మనం, 60వవార్డుకు దాకారపు అనురాజ్, 61వ వార్డుకు రజియాబేగం, 62వ వార్డుకు మరియాదాస్, 63వ వార్డుకు దేవా, 40వ వార్డుకు సుశీల పోటీ చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక ప్రాంత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా వరలక్ష్మిని నియమిస్తున్న వెళ్ళడించారు. బరిలో దిగిన అభ్యర్థులను ఓట్లు వేసి ఆఖండ విజయాన్ని చేకూర్చాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు శంకు వెంకటేశ్వరరావు, పశ్చిమ కాంగ్రెస్ ఇంచార్జ్ గుడేల కోటేశ్వరరావు, వార్డు అద్యక్షులు నడుపూరు వెంకటరమణ, మైనార్టీ ఇంచార్జ్ మహ్మద్ నురిద్దీన్, నాయకులు కార్యకర్తలు సలీం అన్సారీ, వలీ, సయ్యిద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# దామా ఆధ్వర్యంలో వైసీపీలో చేరికలు



గాజువాక: టి డి పి సీనియర్ నాయకురాలు భాను వంద మంది కార్యకర్తలతో దామా సుబ్బరావు ఆద్వర్యంలో వైసీపీలో చేరారు. సోమవారం 86వ వార్డ్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వైకాపా వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి దామ సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఆకరుశుతులై ఇతర పార్టీల నుంచి చాలా మంది వైసీపీ తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు. అలాగే 86వ వార్డులో రోజువారి కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం మీ సేవలో ఉంటానని, ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కార్పొరేటర్ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ బాబు, రాజకుమార్ ఆచార్య, చేగొంటి శ్రీను, పద్మ, రజినీ, సాయి, నజీర్ , రాజు విష్ణు తదితరులు పాల్గున్నారు.

# పదిలో మంచి ఫలితాలు సాధిస్తే మంచి భవిష్యత్

## విశాఖ పబ్లిక్ స్కూలు కరస్పాండెంట్ జి అప్పలరాజు

అచ్యుతాపురం : విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి పదవ తరగతిలో మంచి పలితాలు సాధిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని విశాఖ పబ్లిక్ స్కూలు కరస్పాండెంట్ జి అప్పలరాజు అన్నారు . సోమవారం స్థానిక విశాఖ పబ్లిక్ స్కూలులో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు . పాఠశాల ప్రిన్సిపల్ వసంత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడ రాణించాలన్నారు . అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ , ఉపాధ్యాయినిలు , విద్యార్థులు పాల్గొన్నారు .

# న్యాయం కోరుతూ డిఆర్వో సత్తిబాబుకు వినతి

కాకినాడ : వైద్యుల నిర్వాకంతో చేతిని కోల్పోయి నిరాధారమైన తమ కుటుంబాన్ని ఆదుకోవాలని, అలాగే సరైన చికిత్స అందించకుండా, తాత్సారం చేసి తీవ్రనష్టానికి గురిచేసిన ప్రయివేటు హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన చిట్టూరి వెంకటలక్ష్మి కోరారు.ఈమేరకు సోమవారం డీఆర్వో సత్తిబాబుకు వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త సూరిబాబు కల్లుగీత కార్మికునిగా పనిచేస్తూ గత నెల 16 న కాలుజారి చెట్టుపై నుండి పడటంతో కాళ్లు,చేతులకు తీవ్ర గాయాలుకాగా చికిత్స నిమిత్తం కాకినాడ లోని శ్రీ అక్షర హాస్పిటల్ కు తరలించామని, డా.ఎన్. బ్రహ్మానంద రెడ్డి, ఇతర సిబ్బంది వైద్య సేవలు అందించడంలో వహించిన అలసత్వం కారణంగా చేరిన మూడో రోజు చేయి కుళ్ళిన కారణంగా డా.బ్రహ్మానంద రెడ్డి పరీక్షల నిమిత్తం సుశ్రుతి స్కానింగ్ సెంటర్‌కు పంపగా,చేయి ఇక పనికిరాదని పరిక్షా నివేదికలో పేర్కొన్నారని, ఈ విషయం శ్రీ అక్షర డాక్టర్ కు నివేదించగా, ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకుపొమ్మని సలహా ఇచ్చారన్నారు.

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వైద్యులు పరీక్ష చేసి ముందుగా వస్తే ఫలితం వుండేదని తెలిపారని, కుళ్ళిన చేయి తొలగించాలని అన్నారన్నారు.విధిలేని పరిస్థితుల్లో తన భర్త చేయి కోల్పోవడంతో తాము కుటుంబంతో సహా రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తంచేశారు. సకాలంలో తగిన చికిత్స అందించని హాస్పిటల్ పై చర్యలు తీసుకుని, గుర్తింపు రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

# 'భాగ్యలక్ష్మి' కి 'విశాఖ ఆణిముత్యం' ఉగాది అవార్డు



సింధియా/ములగాడ: ప్రముఖ సంఘ సంస్కర్త, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మికి మధర్ తెరిసా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ "విశాఖ ఆణిముత్యం" అవార్డును ఉగాధి సంధర్భంగా అందజేసారు. ఆదివారం స్థానిక పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో భాగ్యలక్ష్మికి మథర్ థెరిసా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచార్యులు డా. పి.విశ్వనాథం, డా. పి.ప్రేమానంధం చేతుల మీదుగా బహుకరించారు. అవార్డు కింద ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో, మెడల్‌ను అందజేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత 25సం. నుంచి భాగ్యలక్ష్మి విధ్యార్థులను సామాజిక సేవా కార్యక్రమంలో భాగం చేస్తూ చైతన్య వంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. మహిళల అభివృద్ధికి పాటు పడుతున్నందుకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు గతంలో అనేక జాతీయ, అంతర్జాతీయ పురుష్కారాలను ఎన్నో అందుకున్నారని తెలియజేసారు. భారత రాష్ట్రపతి చేతులమీదుగా జాతీయ ఉత్తమ ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారి అవార్డును రాష్ట్రపతి భవన్‌లో స్వీకరించారని గుర్తుచేసారు. అనంతరం భాగ్యలక్ష్మికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మనోబలం

## - స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి - రాజశ్యామల అమ్మవారికి పీఠపూజ





స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్న సంక్షేమ శాఖ మంత్రి విశ్వరూప్



విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్న అమలాపురం యంపీ చింతా అనురాధ, పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు.

విశాఖపట్నం : ఆధ్యాత్మిక చింతనతోనే మానవుడికి మనోబలం సిద్ధిస్తుందన్నారు విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి. హిందూ ధర్మ ప్రచార యాత్ర కోసం కోనసీమలో పర్యటించిన స్వామిజీ అమలాపురంలోని గాయత్రీ మందిరంలో శారద స్వరూప రాజశ్యామల చంద్రమౌళీశ్వరులకు పీఠపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా అనుగ్రహ భాషణం చేస్తూ వేదభూమిగా పేరున్న కోనసీమలో హిందూ ధర్మ ప్రచార యాత్ర చేపట్టడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మునులు సంచరించిన ప్రాంతం కావడం వల్లే కోనసీమ పాడి పంటలతో సస్యశ్యామలంగా అలరారుతోందని చెప్పారు. కోనసీమలో పుట్టి పెరగడం ఇక్కడివారికి ఏనాడో చేసుకున్న అదృష్టమన్నారు. స్వామీజీ స్వహస్తాలతో నిర్వహించిన పీఠపూజను వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కూచిమంచి మల్లపరాజు, కూచిమంచి శ్రీరామ్ ఆధ్వర్యంలో పీఠపూజా కార్యక్రమాన్ని స్వామి వారు నిర్వహించారు. అనంతరం విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్రను కిట్స్ మెడికల్ కాలేజీ ఉద్యోగులు కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

# ఎన్నికలను రద్దు చేయండి

## విశాఖ నగర కాంగ్రెస్ కమిటీ



విశాఖ సిటీ: ఎన్నికలు వాయిదా కాకుండా మొత్తం ఎన్నికలను రద్దు చేయాలని తిరిగి కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని విశాఖ నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నారాయణరావు మాట్లాడుతూ కనీస సమయం కేటాయించకుండా ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి ప్రచారానికి సమయం లేకుండా సరైన అభ్యర్థిని నిలపడానికి అవకాశం లేకుండా కుట్రపూరితంగా జరిగిన ఎన్నికను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్‌తో ఎన్నికలు నిర్వహించాలని, అలాగే ఎన్నికల మీద దృష్టి పెట్టకుండా ప్రభుత్వం కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి మాట్లాడుతూ నిర్బంధ ఎన్నికలు దారుణమని. ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికల నిర్వహణ జరిగిందని, తగిన సమయం కూడా కేటాయించలేదని. ఈ విషయాన్ని సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ గ్రహించాలని అంతవరకు దీనిపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తెలిపారు. సంకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా వైరస్ పారాసిటమాల్ టాబ్లెట్ వల్ల అరికడితే చైనాలో ఇటలీలో ఎందుకు ఇంత మంది మరణిస్తారని ప్రశ్నించారు. కరోనా వైరస్‌పై అవగాహన కోసం నాయకులందరూ మాస్కు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కోట సుబ్బారావు, వజ్రపర్తి శ్రీనివాసరావు, సింకా, గుత్తుల శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నగర కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది.

# విశాఖలో సరికొత్త హస్క్‌వర్న బైక్స్ ఆవిష్కరణ



విశాఖపట్నం: అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న సరికొత్త స్వీడిష్ బ్రాండ్ హస్క్‌వర్న మోటర్ సైకిల్స్‌ను సోమవారం సాయంత్రం హుసవర్ణ బీచ్ పార్టీ, రేస్ ఆటో ఎక్స్పో, బీచ్ రోడ్ వద్ద ఆవిష్కరించారు. ఎస్‌విటి మరియు విఐటి రెండు వేరియంట్స్ లో ఇది లభిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరుణ్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ వరుణ్ దేవ్ విచ్చేసి, సరికొత్త హుసవర్ణ మోటర్ సైకిల్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో కెటిఎం ఏరియా మేనేజర్ గోపాల్ శ్రీవాత్సవ, వరుణ్ బజాజ్ సి.ఇ.ఓ. శ్రీనివాస్, ప్రకాష్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 4 హస్క్‌వర్న మోటర్ సైకిల్స్‌ను డెలివరీ చేశారు.

సరికొత్త హస్క్‌వర్న మోటర్ సైకిల్ లో అమర్చిన ఫ్యూయల్ ఇంజెక్టెడ్, లిక్విడ్ కూల్డ్, సింగిల్ సిలిండర్ ఫోర్ స్ట్రోక్ 250 సిసి డ్యూయల్ ఓవర్ హెడ్ కామ్ షాఫ్ట్ ఇంజన్ ఇస్తుంది 30 బిహెపి అత్యుత్తమ పవర్. టార్క్ డ్రైవ్ టెక్నాలజీ, హైడ్రాలిక్ లైబ్రి బ్రేక్ కాలిపర్స్, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ బోష్ట్ ఏబీఎస్ సిస్టమ్, డార్క్ కలర్, ధృఢమైన గరుకైన టైర్లు, డిజిటల్ డిస్ ప్లే, స్వీడిష్ లైఫ్ స్టైల్ డిజైన్ దీని ప్రధాన సుగుణాలు.

ఎస్‌విటి మోడల్ ఎంబ్లర్ ఇన్‌స్పైర్ డిజైన్, సుదూర ప్రయాణాలకు అనువైనది, దీని అప్ రైట్ సీటింగ్ పొజిషన్లో సౌకర్యవంతమైన రైడింగ్ లభిస్తుంది. విఐటి మోడల్ కెఫే రేసర్ ఇన్‌స్పైర్ డిజైన్, హైవే మరియు సిటీ రైడింగ్ కు అనువుగా రూపొందించబడింది. దీని క్లిప్ ఆన్ హ్యాండిల్ బార్, లీన్ డౌన్ స్టాన్స్ తో పాటు దూకుడైన రైడింగ్‌ని ఇస్తుంది.

ఈ సందర్భంగా వరుణ్ బజాజ్ సిఇఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, సరికొత్త స్వీడిష్ బ్రాండ్ హస్క్‌వర్న మోటర్ సైకిల్స్ అత్యుత్తమ సామర్ధంతో, ఆకర్షణీమైన స్వీడిష్ లైఫ్ స్టైల్ డిజైన్‌తో థ్రిల్లింగ్ రైడ్ అనుభూతిని అందిస్తాయని, 1903లో దీని మొట్టమొదటి మోటర్ సైకిల్ విడుదల అయ్యిందని, 117 సం.లుగా ఇది ప్రజాదరణను పొందుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

### ఆటో షో లో వరుణ్ మారుతి బీఎస్ 6 విటారా


# బ్రెజ్జా పెట్రోల్ ప్రదర్శన




విశాఖపట్నం: విశాఖ బీచ్ రోడ్‌లో జరిగిన ఆటో షోలో వరుణ్ మారుతి బీఎస్ 6 సరికొత్త బ్రెజా ప్రదర్శన జరిగింది. ఈ ఆటో షో లో మారుతి బీఎస్ 6 సరికొత్త బ్రాండ్‌ని విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ మారుతి జనరల్ మేనేజర్ అబ్బాస్ మాట్లాడుతూ, ఈ కారుకి మంచి స్పందన వస్తుందని చెప్పారు. ధరలు రూ.7.34 లక్షల నుంచి రూ.11.91 లక్షల రేంజ్ (ఎక్స్ షోరూం ధరలు)లో ఉన్నాయని, బిఎస్ 6 పెట్రోల్ విటారా బ్రెజాను 1.5 లీటర్ కె-సీరీస్ ఇంజతో రూపొందించామని, పెట్రోల్ వేరియంట్‌లో 5 గేర్లు (మాన్యువల్) వెర్షతో పాటు ఎఎంటి (ఆటో మేటిక్ ట్రాన్షిషన్)ను కూడా అందిస్తున్నామని తెలిపారు. దీని ధర రూ.11,91 లక్షల వరకు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ మారుతి సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# ఫలించిన విశాఖ ఎంపీ ఎంవీవీ ప్రయత్నం

- ఈసీ హెచ్‌ఎస్‌కు బకాయిపడిన నిధుల విడుదలపై కేంద్రం గ్రీన్ సిగ్నల్
- గతంలో పలుమార్లు ఇదే విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంవీవీ
- రూ.499కోట్ల బకాయిలను విడుదల చేస్తున్నట్టు బదులిచ్చిన కేంద్ర డిఫెన్స్ శాఖామంత్రి
- హర్షం వ్యక్తంచేస్తున్న ఎ.పి ఈసీ హెచ్‌ఎస్ బెన్ ఫెషరీస్ వెల్ ఫేర్ అసోసియేషన్ సభ్యులు
- విశాఖ ఎంపీకు ప్రత్యేక కృతజ్ఞతలు



విశాఖపట్నం : గత కొన్నేళ్లుగా చెల్లింపులు కాక, పెండింగ్‌లో ఉన్న సీజీ హెచ్‌ఎస్ బిల్లులకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఎక్స్ సర్వీస్ మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీం (ఈసీ హెచ్‌ఎస్) లో భాగంగా క్యాష్ లెస్ సేవలు పొందేందుకు వీలుగా పలు ప్రైవేటు ఆసుపత్రులు అందులో సభ్యులకు వైద్యాన్ని అందిస్తున్నాయి. ఈ క్రమంలో రూ.1745కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. ఆ బకాయిలను తక్షణమే సభ్యుల తక్షణ అవసరార్థం విడుదలచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇదే విషయాన్ని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పార్లమెంట్ లో ప్రస్తావించడంతో పాటు, కేంద్ర ఆరోగ్యశాఖ అడిషనల్ డిప్యూటీ డైరక్టర్ ను న్యూఢిల్లీ లో పలుమార్లు కలిసి ఈ విషయం పై ప్రముఖంగా చర్చించారు. ఇప్పటికే ఆమోదించబడ్డ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సీజీ హెచ్ సభ్యుల బకాయిలను చెల్లించాల్సిన విషయం పై పలుమార్లు విన్నవించారు. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఇదే విషయాన్ని మరోమారు ఆయన లేవనెత్తారు. కేంద్ర రక్షణ శాఖామంత్రి(మినిస్టర్ ఆఫ్ స్టేట్) శ్రీపాద్ నాయక్ కు లిఖిత పూర్వకంగా ప్రశ్నలు సంధించారు. దీనికి బదులిచ్చిన ఆయన , ఈ యేడాది ఫిబ్రవరి 20 నాటికి రూ.1745కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉండగా, రూ.499కోట్ల బిల్లుల చెల్లింపునకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. తక్కిన రూ.1246కోట్ల రూపాయల బిల్లులు ఆమోద ప్రక్రియలో ఉన్నాయని ఎంపీ కార్యాలయానికి బదులిచ్చారు. ఈ క్రమంలో బిల్లుల చెల్లింపునకు అడ్డంకు తొలగడంతో ఎ.పి ఈసీ హెచ్‌ఎస్ బెనిఫిషరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంలో పలు శాఖల్లో విధులు నిర్వర్తించి విశ్రాంతి చెందిన తమకు విశాఖలో 31 ప్రైవేటు ఆసుపత్రులు ఎంపానల్ అయి ఉన్నాయన్నారు. గత కొన్నాళ్లుగా తమకు కేంద్రప్రభుత్వ ఆరోగ్య సంస్థ బకాయిలు విడుదలచేయకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తంచేసారు. ఇదే విషయం పై విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ను తాము కలిసి, వినతి పత్రాన్ని అందించగా, ఆయన తక్షణం స్పందించారన్నారు. పలు మార్లు ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రముఖంగా విశాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపునకు మార్గం సుగమం అయిందని సంతోషాన్ని వ్యక్తం చేసారు. ముఖ్యంగా విశాఖ ఎంపీ కు ఆయా సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ తన పార్లమెంట్ పరిధిలో ఏ ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కోవడం తనకు ఇష్టముండదన్నారు. ప్రజాశ్రేయస్సే తన పరమావధి అనీ, సమస్యలపై నిరంతరం తన గళం పార్లమెంట్‌లో వినిపిస్తానని స్పష్టంచేశారు.

### ఎన్ని అవాంతరాలు వచ్చినా

# వైకాపా గెలుపు ఖరూ

### జీవీఎంసీ 42వ వార్డు వైఎస్ఆర్‌సీపీలోకి భారీగా చేరికలు



అక్కయ్యపాలెం: ఎన్ని అవాంతరాలు వచ్చినా స్థానిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో ప్రజల ఆశీస్సులతో విజయ పతాకాన్ని ఎగర వేస్తుందని వైకాపా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే.కే రాజు అన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దక్షిణ నియోజకవర్గంలో పోటీ చేసిన హైదర్ అలీ సింకా తనయుడు, 42 వార్డుకు చెందిన యువ నాయకుడు, ఇసాక్ సింకా వార్డుకు చెందిన 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో కలిసి సోమవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డు అధ్యక్షుడు జుబేర్ అధ్యక్షతన దొండపర్తి జంక్షన్‌లో గల సింకా గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే కే రాజు, మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా నాయకుడు డాక్టర్ ఎస్ ఏ రెహమాన్, ఆళ్ళ శివ గణేష్, అంబటి శైలేష్, 42వ వార్డు వైకాపా అభ్యర్థి ఆళ్ల లీలావతి సమక్షంలో ఇసాక్ సింకా, వార్డుకు చెందిన 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం కే కే రాజు వారికి కండువాలు కప్పి వైకాపా పార్టీలో పని చేయడానికి ఆహ్వానించారు.

ఫారూకి, బులుసు జగదీష్, జుబేర్, షరీఫ్, ఆళ్ళ శ్రీను, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### కరోనాపట్ల

# అప్రమత్తంగా వ్యవహరించండి

### ఆందోళన చెందవద్దు .. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టండి

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: కరోనా వ్యాధి పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో ఆయన వర్సిటీ ప్రిన్సిపాల్స్, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రిన్సిపాల్స్ , హాస్టల్ వార్డెన్లు, వైద్యాధికారులతో ప్రత్యేకంగా ర్యాపిడ్ ఏక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి అంతంత మాత్రంగానే ఉందన్నారు. దీనిపై భయాందోళనలకు గురవకుండా తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు అవలంబించాలని సూచించారు. హాస్టల్స్, పరిసరాల్లో నిత్యం పూర్తిస్థాయిలో పరిశుభ్రవాతావరణాన్ని ఉంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్స్‌లో విద్యార్థులకు కరోనా పట్ల అవగాహన కల్పించే దిశగా పోస్టర్లను తయారు చేసి ప్రదర్శించాలని నిర్ణయించారు. ఆయుష్ శాఖ అధికారులు అందించే మందులపై అవగాహన కల్పించారు.

సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, టి.వినోద రావు, కె.వి రమణ మూర్తి, ఎస్.సుమిత్ర, ఎం.ప్రమీల దేవి, జి.సత్యనారాయణ, శివ ప్రసాద్, డాక్టర్ జి.ఎస్.ఎన్ మూర్తి డీన్‌లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుదాం

### మాజీ మంత్రి వెంకటరెడ్డి



తాడేపల్లి : మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి, ఆయన కుమారుడు గాదె మధుసూదన్ రెడ్డిలు సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తమను నమ్మించి పార్టీలో చేర్చుకుని.. ఆ తర్వాత గౌరవం లేకుండా చేశారని మండిపడ్డారు. టీడీపీలో చాలా అవమానాలు భరించామని తెలిపారు. చంద్రబాబు నైజం అర్థమైందని.. ఆయనది మోసం చేసే వ్యక్తిత్వం అని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌పై అభిమానంతో వైఎస్సార్‌సీపీలో చేరామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్టు చెప్పారు. గాదె మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. 6 నెలల్లోనే హామీలన్ని పూర్తి చేసిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని అన్నారు. అందుకే స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరానని వెల్లడించారు. జీవితాంతం వైఎస్సార్ సీపీలోనే కొనసాగుతానని చెప్పారు.

**వైఎస్సార్‌సీపీలో చేరిన శిద్దా హనుమంతరావు, ప్రకాశ్‌రావు**

టీడీపీ నేతలు శిద్దా హనుమంతరావు, సూర్యప్రకాశ్ రావులు సోమవారం సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం శిద్దా హనుమంతరావు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధిలో పాలపంచుకుంటామని అన్నారు. ప్రకాశ్‌రావు మాట్లాడుతూ.. ఇకపై తాము సీఎం జగన్ బాటలో నడుస్తామని తెలిపారు.



సీతమ్మధారలో పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుని మార్యద పూర్వకంగా కలసిన మాజీ ఎమ్యెల్లే గురుమూర్తి రెడ్డి, పార్టీ నాయకులు వెంకటరమణ రెడ్డి, అప్పారావు, సత్యరావు పలువురు.

# మా దేశానికి రావొద్దు

### బ్రిటన్, ఈయూతో భారత్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 18 నుంచి బ్రిటన్, ఈయూ, టర్కీ దేశాల వారిని భారత్‌లోకి అనుమతించరాదని నిర్ణయించింది. ఇది ఎంత కాలం అనేది మాత్రం తెలియరాలేదు. ప్రస్తుతం కరోనా యూరప్‌లో విజృంభిస్తోంది. ఈ కారణంగా అక్కడ మరణాల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. దీంతో కరోనా వ్యాప్తిని కట్టడి చేసేందుకు భారత్ బ్రిటన్, ఈయూ, టర్కీ దేశాలనుంచి వచ్చే యాత్రికులను అనుమతించరాదని నిర్ణయం తీసుకుంది. భారత్‌లో ఇప్పటివరకూ వందకుపైగా కరోనా కేసులు నమోదు కాగా ఇద్దరు వృద్ధులు మరణించారు. కరోనా కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆరువేల మంది చనిపోయారు. లక్షన్నర మందికి కరోనా లక్షణాలున్నట్లు గుర్తించారు.

### ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ ఛర్ఖా క్లస్టర్

న్యూఢిల్లీ: మిషన్ సోలార్ ఛర్ఖా కింద ఆంధ్రప్రదేశ్‌లో సోలార్ ఛర్ఖా క్లస్టర్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్సీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. మిషన్ సోలార్ ఛర్ఖాను ఎంఎస్ఎంఈ 2018-19లో ప్రారంభించింది. దీని కింద దేశంలో 50 సోలార్ ఛర్ఖా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని మంత్రి చెప్పారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com